VISALANDHRA VIJAYAWADA Phone No 376

4 పేజీలు 6 నయా పైసలు రిజిష్టర్డు నెం A 193

శాంతి సందేశంతో నెహ్రూ

కలకత్తా, డిసెం 27
[illegible] శాంతిసందేశాన్ని పంపారు. [illegible] శాంతిసందేశం [illegible]. [illegible] రెండు [illegible] పాటుపడుతున్నారు. శాంతిసందేశ స్థానిక కార్యక్రమాలకు అధ్యక్షత వహిస్తారు.

విశాలాంధ్ర

సంపుటి 6 ★ విజయవాడ సోమవారం పుష్యం 2-1879 [డిసెంబరు 23-1957] ★ సంచిక 260

Iris Inks for ALL PENS IN FIVE COLOURS
ఐరిస్ సిరాలు
[illegible]
తయారు చేయువారు:
Research Chemical Laboratories,
Madras-4. Bangalore-3. New Delhi-1.

పశ్చిమ రాజ్యాల నుద్దేశించి సుప్రీం సోవియట్ శాంతి విజ్ఞాపన

వచ్చేజనవరి 1నుంచి అమెరికా, బ్రిటన్, రష్యాలు అణ్వస్త్ర పరీక్షలను ఆపాలని ప్రతిపాదన

అట్లాంటిక్ కూటమి, వార్సా సంధి దేశాల మధ్య నిరాక్రమణ సంధి జరగాలని సూచన

మాస్కో, డిసెంబరు 21

అణ్వస్త్రాలను నిషేధించాలని, అట్లాంటిక్ కూటమి వార్సాసంధి రాజ్యాల మధ్య నిరాక్రమణ ఒడంబడిక చేసుకోవాలని కోరుతూ, పశ్చిమ రాజ్యాల నుద్దేశించి, నష్ట సూత్రాలతో సుప్రీం సోవియట్ నేడొక విజ్ఞప్తి ప్రకటించింది.

సుప్రీం సోవియట్ ఉభయసభలూ క్రిందివిధంగా తీర్మానించాయి:

1. సోవియట్ యూనియన్, అమెరికా, బ్రిటన్లు అణు, హైడ్రోజన్ ఆయుధాలను ఉపయోగించబోమని వాగ్దానం చెయ్యాలి.

2. 1958 జనవరి 1వ తేదీనుంచి అణు, హైడ్రోజన్ అస్త్రాల పాటవ పరీక్షలు ఆపడానికి పై మూడు ప్రభుత్వాలు అంగీకరించాలి.

3. అణు హైడ్రోజన్ ఆయుధాలను తయారు పశ్చిమ జర్మనీల భూభాగంపై ఉంచకుండా వుండటానికి మూడు ప్రభుత్వాలూ అంగీకరించాలి. అణ్వస్త్రాలులేని ప్రాంతాన్ని ఏర్పరచాలనే పోలండ్, చెక్, తూర్పు జర్మనీ ప్రతిపాదనను వారు ఆమోదించాలి

4. అణ్వస్త్రాలుగల ఈ మూడు దేశాలూ తమ సైనిక బలాన్ని బాగా తగ్గించడానికి ప్రయత్నించాలి.

5. వార్సా సంధి, అట్లాంటిక్ కూటమి రాజ్యాలమధ్య నిరాక్రమణ సంధి జరగాలి.

6. మధ్యప్రాచ్య దేశాల స్వాతంత్ర్యానికి వ్యతిరేకంగా వెయ్యాలి తీసుకోగూడదని అంగీకరించాలి. మధ్యప్రాచ్యంలో బలప్రయోగాన్ని నిషేధించాలి.

7. యుద్ధ ప్రచారాన్ని అంతం చేయాలి. విభిన్నదేశాలమధ్య వ్యాపార సాంస్కృతిక సంబంధాలను అభివృద్ధి పరచాలి

సోవియట్‌తో సంప్రతింపులు

అట్లాంటిక్ కూటమి తెరవెనుక విషయాలు

పారిస్, డిసెంబరు 20

నిరాయుధీకరణ విషయమై సోవియట్‌తో విదేశాంగ మంత్రుల స్థాయిలో కూడా సంప్రతింపులకు సంసిద్ధతను తెలుపుతూ అట్లాంటిక్ కూటమి ప్రకటనలో ఉన్న అంశం రాజకీయ వర్గాలలో ఆశ్చర్య పూర్వక వ్యాఖ్యానాలకు దారితీస్తూంది. అమెరికాపై ఒత్తిడి తెచ్చి తక్కిన దేశాలు ఈ అంశాన్ని సాధించగలిగాయని అంటున్నారు.

ఈ తుది ప్రకటన తొలి ముసాయిదాలో ఈ అంశం లేకుండా ఉన్నదని ఇప్పుడు వెల్లడి అయింది. ఐరాస నిరాయుధీకరణ ఉప సంఘం చర్చలు తిరిగి ప్రారంభమయేలా చేసేందుకే సోవియటుతో విదేశాంగ మంత్రుల స్థాయిలో సంప్రతింపుల జరపాలని అందులో ఉంది. చివరకు వెలువడిన ప్రకటనలో అలా లేదు. ఆ ఉపసంఘంలో పాల్గొనేందుకు సోవియట్ నిరాకరించిన విషయం అందరికీ తెలిసినదే. దీనిని దృష్టిలో పెట్టుకొన్నే" ఆకమిషన్‌లో పాల్గొనేందుకు సోవియట్ నిరాకరిస్తే నిరాయుధీకరణ విషయమై ప్రతిష్టంభనను తొలగించేందుకు విదేశాంగ మంత్రుల స్థాయిలో సోవియటుతో "సంప్రతింపుల జరపాల"ని ఇప్పటి ప్రకటనలో ఉంది.

నిరాయుధీకరణ సంప్రతింపులు

కొనసాగిస్తూనే ఉండాలని న్యూజిలాండ్ ప్రధాని ప్రకటన

ఆక్లాండ్, డిసెంబరు 21

నిరాయుధీకరణ విషయంలో సంప్రతింపులు కొనసాగిస్తూనే వుండాలని, ఈ ప్రపంచాన్ని సంక్షోభంనుంచీ సర్వనాశనంనుంచీ తప్పించాలంటే పరస్పర విశ్వాసం ప్రాతిపదికగా నిరాయుధీకరణ సంప్రతింపులు కొనసాగించడంతప్ప గత్యంతరంలేదని న్యూజిలాండ్ ప్రధాని వాల్టర్ నాష్ ఇక్కడ అంతర్జాతీయ పత్రికారచయితల బృందంతో చెప్పారు.

ఈ పత్రికారచయితలు విమానం మీద ప్రపంచ పర్యటనచేస్తూ ఇక్కడికి వచ్చారు.

పశ్చిమ సంవత్సరం నిర్వహించవలసిన కర్తవ్యమేమిటి అని ప్రశ్నించగా నాష్ ఇలా జవాబు చెప్పారు:

భయం లేకుండా బ్రతకడం, తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకొనే స్వేచ్ఛ అనే ఈ ప్రాథమిక మానవసూత్రాలను పరిరక్షించేబాధ్యత ప్రపంచ రాజకీయ నాయకులపై వున్నది.

మానవ అవసరాలను తీర్చడం అనే ఉమ్మడి ఆశయాన్ని సాధించడం కోసం వివిధ దేశాలమధ్య సహకారానికి ఒక అంతర్జాతీయ సంస్థ అవసరం. ఉద్రిక్తత ముమ్మరంగా వున్న ప్రస్తుత ప్రపంచంలో కేవలం సంప్రతింపుల వల్ల మాత్రమే సమస్యలను పరిష్కరించడం సాధ్యం.

సహకార ప్రాతిపదికగా ఏర్పడిన ప్రపంచజాతుల సంస్థ ప్రధానలక్ష్యం నిరాయుధీకరణయై వుండాలి.

బ్రహ్మాండమైన అణుశక్తిని మానవ జాతి క్షేమానికి ఉపయోగించాలి. అందరికీ మంచి ఇళ్లు, మంచి బట్టలు, ఉద్యోగం, వార్ధక్యంలో రక్షణకోసం ఈ శక్తిని వినియోగించాలి అని ఆయన చెప్పారు.

న్యూజిలాండ్ కార్మిక మంత్రి ప్రసంగిస్తూ, తమ దేశం శాంతిని వాంఛిస్తున్నదనీ, అణ్వాయుధ పాటవ పరీక్షలను ఇటు పశ్చిమ రాజ్యాల వారు అటు రష్యా ఆడేపనిగా సాగించటం తమకు నచ్చదనీ చెప్పారు. అణ్వాయుధ బలంగల దేశాలు సంప్రతింపుల ద్వారా ఈ పరీక్షలను ఆపాలనేది తమ అభిరుచి అన్నారు. అయితే తాము పాటవ పరీక్షలను వ్యతిరేకించడం లేదన్నారు.

ఆశించిన దానికన్నా అత్యధిక ఫలితం

అట్లాంటిక్ కూటమి సమావేశం వల్ల చేకూరినట్లు డల్లస్ వ్యాఖ్య

వాషింగ్టన్, డిసెంబరు 21

ఉత్తర అట్లాంటిక్ కూటమిలో అమెరికా ఆశించిన దానికన్నా ఎక్కువ ఫలితమే కలిగింది అని అమెరికా విదేశాంగ మంత్రి జాన్ ఫాస్టర్ డల్లస్ ఇక్కడ విమానం దిగగానే పత్రికలవారితో చెప్పారు.

డల్లస్ పారిస్‌నుంచి వస్తూ వస్తూ స్పెయిన్‌లో జనరల్ ఫ్రాంకోతో సంభాషణలు జరిపారు.

పారిస్ సమావేశం శాంతి పోరాటానికి మరొక అధ్యాయాన్ని చేర్చిందని ఆయన చెప్పారు.

సోవియట్ యూనియన్ నుంచి తిరిగి నిరాయుధీకరణ చర్చలకు తీసుకొని రావాలన్న తమ ప్రగాఢ వాంఛను పారిస్ సమావేశం పురస్కరించిందన్నారు.

నిరాయుధీకరణ సమస్యను చర్చించడం కోసం ప్రత్యేక ఐరాస సమావేశాన్ని కాని, ప్రత్యేకం అంతర్జాతీయ మహాసభను కాని సమావేశపరచాలని రష్యా సూచించిన విషయాన్ని తాము తప్పకుండా విన్నామన్నారు.

డల్లస్ పారిస్‌లో వుండగా ఒక పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ సూత్రప్రాయపు అంగీకారాలకు తాను వ్యతిరేకినని చెప్పారు.

ఇప్పుడు యూరపులో స్వయం సమగ్ర స్థావరాలను, అటం బాంబు గిడ్డంగులను నెలకొల్పడం కోసం పారిస్‌లో సూత్రప్రాయంగా కుదిరిన అంగీకారం మీకు ఆశాభంగం కలిగించిందా? అని విలేకరులు ప్రశ్నించగా "లేదు" అని డల్లస్ సమాధానం చెప్పారు. ఆ సమావేశంలో తామాశించినదానికన్నా ఎక్కువ ఫలితమే కలిగిందన్నారు.

తామాశించిన ప్రధాన నిర్ణయాలన్నింటినీ అట్లాంటిక్ కూటమి కౌన్సిల్ వారు తీసుకొన్నారని కూడా ఆయన చెప్పారు.

ఇని కేవలం సైనిక నిర్ణయాలు మాత్రమే కావు. అవి రాజకీయ, ఆర్థిక సమస్యలకు కూడా సంబంధించినవి అని ఆయన అన్నారు.

కూటమి సమావేశ ఫలితాలను గురించి సోమవారంనాడు రాత్రి అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ రేడియోలో ప్రసంగిస్తారనీ, ఆ ప్రసంగంలో తానుకూడా పాల్గొంటానని డల్లస్ చెప్పారు.

ఏ పరస్పర విశ్వాసంమీద అట్లాంటిక్ కూటమి ఏర్పడిందో ఆ విశ్వాసాన్ని ఈ సమావేశం బలపరిచిందనీ, ఉమ్మడి ప్రమాదాన్నెదుర్కొనడం కోసం అంతా ఐక్యంగా ఉండాలన్న నిర్ణయాన్ని వ్యక్తంచేసిందనీ డల్లస్ చెప్పారు.

జనరల్ ఫ్రాంకోతో తన సంభాషణలఫలితాలనుప్రస్తావించి స్పెయిన్ అమెరికా సంబంధాలు చాలా సన్నిహితం గా వున్నాయనీ, "స్వేచ్ఛా ప్రపంచ" రక్షణకు ఇదెంతో ఇష్టమైనవి అనీ చెప్పారు. అందుకని అట్లాంటిక్ కూటమి నిర్ణయాలను గురించి ఫ్రాంకోతో తాను ముచ్చటించడం సహజమన్నారు.

50 - 25 నయాపైసల నాణేలను శాంతకాలం తర్వాత కాని ముద్రించే యోచనలేదని ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ లోక్‌సభలో చెప్పారు.

ఇరియన్ సాధనకు ఇండొనేషియామద్దతు

ఇండొనేషియాప్రధానివివరణ

జకార్తా, డిసెంబరు 22

పశ్చిమ ఇరియన్ సాధనకు ఇండొనేషియా చేసే కృషిలో కానవస్తున్న కొత్తపోకడలను వివరిస్తూ ఇండొనేషియా ప్రధాని జువాండా కార్తవీర్య నిన్నరాత్రి రేడియోలో ఒక ప్రసంగం చేశారు.

ఈ చర్యలకు మూడు ఆశయాలున్నాయి. ఒకటి పశ్చిమ ఇరియన్‌ను ఇండొనేషియా సార్వభౌమత్వం క్రిందికి తెచ్చే పనిని త్వరితం చేయడం. రెండు దేశ ఆర్థిక వ్యవస్థను త్వరత్వరగా చక్కదిద్దడం, మూడు - అంతర్జాతీయ ప్రపంచంతో సంబంధాలను పెంపొందించుకొని ఇండొనేషియా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని అమలుజరపడానికి కావలసిన వెసులుబాటు సంపాదించడం అని ఆయన పేర్కొన్నారు.

ఈ కొత్త ధోరణుల వల్ల ఇటు స్వదేశంలోనూ, విదేశాల్లోను కొన్ని ఇబ్బందులు కలగవచ్చును. కాని ఇప్పుడు దేశాన్నెదుర్కొంటున్న అడ్డంకులను తొలగించి సమస్యలను సత్వరంగా పరిష్కరించడానికి ఇదొక్కటే మార్గమని ప్రభుత్వం దృఢంగా విశ్వసిస్తోంది అన్నారాయన.

ఇండొనేషియాపై డచ్చివారి పలుకుబడి ఇటు అంతరంగ పరిస్థితిని చక్కదిద్దడానికి కాని అటు విదేశాలతో సంబంధాలను మెరుగుపరచుకొనడానికి కాని ఏమాత్రమూ వీలుగా లేదని ఆయన అన్నారు.

స్పుత్నిక్ నిర్మాతలకు లెనిన్ బహుమతి

మాస్కో, డిసెంబరు 21

స్పుత్నిక్ నిర్మాణంలో పాల్గొన్న సోవియట్ శాస్త్రజ్ఞులకు లెనిన్ బహుమానాలను ప్రదానంచేసినట్లు టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది

మిగతా వారికి "సోషలిస్టు శ్రామిక వీర" అనే బిరుదం ఇచ్చారు.

మొదటి స్పుత్నిక్‌ని అంతరాళంలోకి పంపిన దాని స్మృతి చిహ్నాలు త్వరలో మాస్కోలో ఒకస్తూపాన్ని నిర్మిస్తారు.

కేరళ శాసనసభ వాయిదా

తిరువనంతపురం, డిసెంబరు 21

కేరళ వ్యవసాయి సంస్కరణల బిల్లును ప్రజాభిప్రాయానికి పంపిన తర్వాత శాసనసభ నిరవధికంగా వాయిదా పడింది.

శాసనసభ సమావేశం డిసెంబరు 12 న ప్రారంభమైంది. ఈ తొమ్మిది రోజుల్లోనూ జస్టిస్ కరం బిల్లును, రైతుల రుణవిమోచనబిల్లును సభవారు సెలెక్టు కమిటీలకు పంపారు. ఆహారపరిస్థితి పైనా, ద్వితీయ ప్రణాళికపైనా చర్చలు జరిపారు. హరిజన, గిరిజన కమిషనర్ నియమకపైన కూడా చర్చలు జరిపారు.

దేశ ఆహార పరిస్థితి

ఆందోళన పడనవసరంలేదని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 21

ఆహార సమస్యవిషయంలో గానీ, విశేష మారకం కొరత సమస్యపైగానీ, మరే సమస్యపైగాని మనదేశం ఆందోళన చెందవలసిన పరిస్థితి ఇప్పుడులేదని ప్రధాని నెహ్రూ నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ జనాంతిక సమావేశంలో చెప్పినట్లు తెలుస్తోంది.

పార్లమెంటు సమావేశం ముగిసిన సందర్భంలో శ్రీ నెహ్రూ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ వివిధ సమస్యలను సమీక్ష చేశారు.

ఆయన తన ప్రసంగంలో యిలా అన్నట్లు తెలుస్తోంది:

"ఈ సమస్యల విషయంలో మనం కొన్నికష్టాలను ఎదుర్కొన వలసిన మాట నిజమే. అయితే ఈ కష్టాలన్నీ మన అభివృద్ధికి సూచనలు మాత్రమే."

మూడవ పంచవత్సరంలోని మొదటి రెండు మాసాల్లోనూ భారత రాజధానిలో చాలమంది పౌరులు కార్యక్రమాలు వుండగ ఇవని శ్రీ నెహ్రూ అన్నారు. జర్మోస్లోవేకియా, బ్రిటన్ ప్రధాని మంత్రులు జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ఢిల్లీని సందర్శించ నున్నారని తెలిపారు.

విశేషమారకం కొరతను గురించి, ఆహార సమస్యను గురించి శ్రీ నెహ్రూ దీర్ఘంగా ప్రస్తావించుతూ, ప్రజాద్రవ్యాన్ని దుర్వినియోగ పరచడం వలన విశేషమారకం కొరత ఏర్పడితే దన్నారు. కొన్ని యంత్రాలను కొనడం వల్లనే అలా జరిగిందన్నారు. ఈ యంత్రాలవలన దేశంలో అభివృద్ధి జరిగిందన్నారు.

ఆహారకొరత అనేది ఒక్క భారత దేశంలో వున్న సమస్యమాత్రమే కాదన్నారు. ఇతరదేశాలుకూడా దీనితో సహా ఇలాంటి కష్టాల నెదుర్కొంటున్నాయన్నారు. భారతదేశానికి ఆహారధాన్యాల నిల్వలు చాలవరకు వున్నాయనీ, సమస్యంతా "సంతృప్తికరమైనపద్ధతిలోనే" పరిష్కరించవలసి వున్నదనీ, ఈవిషయమై ఎవ్వరూ ఆందోళన చెందవలసిన అవసరంలేదని ఆయన వివరించారు.

ఇరిగేషన్ సౌకర్యాలు అభివృద్ధిచెందగల పది కోట్ల యకరాలలో అధికోత్పత్తికోసం కృషిచేయవలసిన ఆవశ్యకతను గురించి ఆయన నొక్కి చెప్పారు. అలాచేస్తే మొత్తం మీద ఆహార పరిస్థితి చాలవరకు మెరుగు కాగలదన్నారు. ఎరువుల ఉత్పత్తిని పెంచుకోవలసిన అవసరాన్ని గురించి కూడా ఆయన మాట్లాడారు. అయితే ఇందుకు కూడా యంత్రాలు కావలసిన విషయాన్ని జ్ఞప్తి తెచ్చారు. ఎరువుల ఉత్పత్తికోసం భారతదేశం ముందు యంత్రాలను తయారు చేసుకోవాలని ఆయనన్నారు.

పార్లమెంటు సమావేశాలు లేని కాలంలో తమ నియోజకవర్గం ప్రజలతో సన్నిహిత సంబంధాలనుపెంచుకోవాలని సభ్యులకు ప్రధాని నెహ్రూ సలహా యిచ్చారు.

యుద్ధ సన్నాహాలు

అరబ్బు పత్రికలఊహ

కైరో, డిసెంబరు 21

మధ్యధరాసముద్రం నుంచి సమగ్ర స్థావరాలను నెలకొల్పాలని అట్లాంటిక్ కూటమి కౌన్సిల్ సూత్రపాయంగా చేసిన నిర్ణయమూ, పశ్చిమాసియాపట్ల వారు ప్రదర్శించిన "తపన్" ఇక్కడ అరబ్బు రాజకీయ వర్గాలలోనూ, పత్రికలలోనూ తీవ్ర విమర్శకు గురౌతున్నాయి.

అమెరికా స్వయంగమనాస్త్రాలను నిలవ వుంచడానికి అంగీకరించిన మూడు దేశాలలో మూడు టర్కీ, ఇటలీ, టర్కీకి అణ్వాయుధాలు చేరడంవల్ల ప్రస్తుతం టర్కీకీ సిరియాకీ ఏర్పడిన స్పర్థలమధ్యలంగా పశ్చిమాసియాలో ఆయుధాల పోటా పోటీ ప్రారంభం కాగలదని వారు వ్యాఖ్యానిస్తున్నారు. దీనివల్ల ఈ ప్రాంతంలో శాంతికి ప్రమాదం ఏర్పడగలదంటున్నారు.

పశ్చిమరాజ్యాల విధానాలకు భిన్నంగా వర్తించే ఏ అరబ్బుదేశానికైనా ఈ అణ్వాయుధాల ప్రమాదకరంగా పరిణమిస్తాయని అరబ్బు రాజకీయవేత్తలంటున్నారు.

అట్లాంటిక్ కూటమి నిర్ణయాలను "యుద్ధ సన్నాహాలు" అని ఈజిప్టు పత్రికలన్నీ ఏకగ్రీవంగా వ్యాఖ్యానించాయి. ఈ నిర్ణయాలు యుద్ధానికాలాలను రగిల్చడానికీ మరో యుద్ధాన్ని ప్రేరేపించడానికి ఉపకరిస్తాయని వ్రాశాయి.

పశ్చిమాసియాలో కూటమివారు కనబరచిన "ఆసక్తి"కి అర్థం ఏమిటని అరబ్బు రాజకీయవర్గాలవారు ప్రశ్నిస్తున్నారు. విశాలమైన ఆఫ్రికాను, అక్కడగల సహజసంపదలను పశ్చిమ దేశాలవారి ఆధీనంలో పెట్టుకొనడానికి కొత్త ప్రయత్నాలు సాగవలసే భయాన్ని వీరు వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర రాష్ట్రాలలో స్వాతంత్ర్యోద్యమాలను అణచడానికి ప్రయత్నిస్తున్న సామ్రాజ్యవాదులకు కూటమి దేశాలు మద్దతివ్వగలవని కూడా వీరు భావిస్తున్నారు.

రష్యా ఉపాధ్యాయ ప్రతినిధి వర్గం

లంకకు జనవరి 10 న రాక

కొలంబో, డిసెంబరు 21

రష్యా ఉపాధ్యాయుల ప్రతినిధులు 21 మంది జనవరి 10 వ తేదీన లంకకు వస్తున్నారు. వీరు లంకలో ఉపాధ్యాయుల యూత్రాక్లబ్బు అతిథులుగా నూడు వారాల పాటుంటారు. ఈ ప్రతినిధి బృందానికి రమ్యశ్రీ ఫెడరేషన్ విద్యా కార్మికసంఘం కార్యదర్శి లిడియా మత్రకోవా నాయకత్వం వహిస్తున్నారు.

సుప్రీం సోవియట్ సమావేశం సమాప్తి

మాస్కో, డిసెంబరు 21

పశ్చిమ దేశాలకు సప్త సూత్రాల శాంతి విజ్ఞప్తిచేసిన తర్వాత సుప్రీం సోవియట్ సమావేశం సమాప్తమైంది.

లోక్‌సభసమావేశంవాయిదా

బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 10 వ తేదీన ప్రారంభమయ్యే సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 21

లోక్‌సభ సమావేశాలను కాల నిర్ణయం లేకుండా నేడు వాయిదా వేశారు. లోక్‌సభ బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 10 వ తేదీన ప్రారంభం కాగలదని తెలుస్తోంది.

లోక్‌సభ మూడో సమావేశం నవంబరు 11వ తేదీన ప్రారంభమైంది. అప్పటినుండి నేటి వరకూ సభవారు 29 ప్రభుత్వ బిల్లులను ఆమోదించారు. అన్నింటికంటేముఖ్యమైనది పంచదార, పత్తాలు, పుగాకుపై కల అమ్మకం పన్నుకు బదులు ఎక్సైజు సుంకాన్ని విధించడం. ఈ బిల్లుపై చర్చ జరిగిన సందర్భంలో అనేకమంది సభ్యులు అమ్మకం పన్నుకు బదులు ఎక్సైజు సుంకం విధించడానికి ఉద్దేశించిన వస్తువుల జాబితాకు మరికొన్ని వస్తువులను కలపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలపై వొత్తిడి తీసుకరావాలని సూచించారు. దీనివలన పన్ను ఎగవేతకు వీలుండదనీ, అదీగాక వ్యాపారస్తులకు అధికారుల నుండి బాధలేకుండా పోతుందనివారు వాదించారు.

ఇంక రెండో ముఖ్యమైన బిల్లు ప్రెసిడెంటిక్ డిక్లరేషన్ చట్టాన్ని మరో మూడేండ్ల పరకూ పొడిగించడానికి తెచ్చినబిల్లు. బిల్లును ప్రవేశపెట్టడానికి తమ అసమ్మతిని తెలుపుతూ ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

కొత్తగా జాగా పరిపాలనా ప్రాంతాన్ని ఏర్పరచడానికీ, ఆర్థిక కమిషన్ సిఫారసులను అమలు జరపడానికీ, ఢిల్లీకి మునిసిపల్ కార్పొరేషన్‌ను ఏర్పరచడానికి బిల్లులు ఈ సమావేశంలో ఆమోదింపబడిన వాటిలో మరికొన్ని.

ఈసారి సమావేశంలో అనేక సమస్యలపై చర్చలు అతి తీవ్రస్థాయిలో సాగాయి. ముఖ్యంగా ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి విదేశాల్లో యిచ్చిన ప్రసంగాలపైనా, న్యూయార్క్ టైమ్సుకు ఇచ్చిన ఇంటర్వ్యూపైనా, చర్చలు ఘాటుగా జరిగాయి. అలాగే జీవితభీమా కార్పొరేషన్ ఓడలో సింగపూర్ చేరాయి.

వస్త్ర "ముద్రణస్వాతంత్ర్యం"లో కొన్ని పాటాలను కొన్నందుకు సభలో అన్ని పక్షాలవారు తీవ్రంగా విమర్శించారు.

విదేశాంగ విధానంపై అన్ని పార్టీల వారు దాదాపు ఏకాభిప్రాయాన్ని కలిగివున్నారన్న విషయం విదేశాంగ వ్యవహారాల చర్చల్లో మరొకసారి స్పష్టమైంది.

ఈసారి జరిగిన 32 సమావేశాలలో దాదాపు 26 శాతమంది ప్రేక్షకులు హాజరయ్యారు. విదేశాంగ వ్యవహారాలపై చర్చ జరిగినమాడు దాదాపు రెండుశాతం స్థానాలు యిచ్చబడ్డాయి.

కరువు భత్యంలో రూ. 5 పెంపుదల

ఏమాత్రం సరిపోదని తంతి తపాల ఉద్యోగుల సమాఖ్య వారి అసంతృప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 21

కాస్కాలిక సహాయంగా అందరూ రూపాయల కరువుభత్యాన్ని మాత్రమే పెంచడం ఏమాత్రం సబబు కాదనీ, అందువలన ఇరువురు తమ అసమ్మతిని తెలుపుతూ జనవరి ఒకటవతేదీనాడు జీతాలు పుచ్చుకోవడానికి నిరాకరించవలసిందిగా తంతీ-తపాల ఉద్యోగుల జాతీయ సమాఖ్య తన సభ్యులందరినీ కోరింది.

ఈ సందర్భంలో సమాఖ్య ఒక పత్రికా ప్రకటనచేస్తూ, ప్రస్తుత పరిస్థితులలో కనీసభత్యంలో అయిదు రూపాయల పెంపుదల చాలతక్కువని పేర్కొన్నారు. సమాఖ్య కేంద్రమంత్రి సిఫారసులకు ఏ మాత్రం సంతృప్తి పడలేదనీ, పేటి ధరలను దృష్టిలో వుంచుకొని పూర్తి పరిహారాన్ని మంజూరు చేయాలని సమాఖ్య కోరింది.

దుచ్చి కాందిశీకులు

సింగపూర్, డిసెంబరు 21

ఇండొనేషియా నుంచి సుమారు మూడువేల దుచ్చి కాందిశీకులు ఓడలో సింగపూర్ చేరారు.

మలయా ప్రధానికి చిన్ పెంగ్ లేఖ

చర్చలకైస్థలకాలనిర్ణయం చేయవలెనని

పెకాంగ్, డిసెంబరు 21

మలయా కమ్యూనిస్టు నాయకుడు చిన్ పెంగ్ వద్దనుంచి తి. కొత్త లేఖ వచ్చినదని మలయా ప్రధాని టంకూ అబ్దుల్ రహ్మాన్ నేడు వెల్లడించారు.

డిసెంబరు నెలాఖరులోగా తనతో సంభాషణలకు ఎవరినో ఒకరిని నంపవలసినదని టంకూ అబ్దుల్ రహ్మాన్ వ్రాసిన లేఖకు జవాబుగా చిన్ పెంగ్ ఈ లేఖ పంపారు.

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు రామసామీని ప్రచారశాఖ అధికారి చెకలియాన్‌ని ప్రభుత్వ ప్రతినిధులతో ప్రాథమిక చర్చలు జరపడంకోసం తాను పంపుతున్నట్లు చిన్ పెంగ్ ఆ లేఖలో తెలియపరిచారు.

అయితే ప్రధానితో జరిపే ఏ చర్చలలోనైనాసరే లంగిసాడ మరియు సమస్య ఉత్పన్నం కాబోదని ఆయన లేఖలో స్పష్టం చేశారు.

చిన్ పెంగ్ వ్రాసిన లేఖలో ఇంకా ఇలా వుంది:

సామ్రాజ్యశక్తుల్ని తరిమివేయడం, మలయా స్వాతంత్ర్యంకోసం పోరాడడమూ మా పార్టీ పోరాటపు సాయుధ విప్లవానికి లక్ష్యమని అందరికీ తెలుసును.

ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోయాలని మా అభిమతంకాదు. అలాగే ఎన్నికైన ప్రభుత్వానికి లొంగిపోవడం అనే సమస్య కూడా ఉత్పన్నంకాదు.

మా ప్రతినిధులు ప్రాథమిక సమావేశానికి హాజరయేందుకు వీలుగా స్థల కాల నిర్ణయం చేయవలసిందిగా కోరుతున్నాను.

హేవిళంబి నామ సంవత్సర
చాంద్రమాన పుష్యమాసం
విదియ 11-40
ఉత్తరాషాఢ 3-02

విశాలాంధ్ర

సోమవారం 23-12-57
2 పుష్యం 1879

శాంతిస్థాపనకై సోవియట్ కృషి

విస్తృత ప్రాంతాలలో సర్వం ధ్వంసం చేయగలిగిన మారణాస్త్రాలు-అణు,హైడ్రోజన్ ఆయుధాలు తయారవుతున్న ఈనాడు, మూడవ ప్రపంచయుద్ధం దాపురిస్తే మానవజాతికే ఘోరవినాశం సంభవించగలదని ప్రపంచ ప్రజలందరూ గుర్తిస్తున్నారు. కనుకనే అణు,హైడ్రోజన్ బాంబుల పరీక్షలను నిషేధించాలని అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

సోవియట్‌యూనియన్ అట్టి నిషేధానికి తన సంసిద్ధతను ప్రకటించుటతోపాటు, సుస్థిర శాంతి స్థాపనకై చొరవతో అనేక యత్నాలు చేస్తున్నది. సుప్రీం సోవియట్ సమావేశం ఇటీవల ఆమోదించిన తీర్మానమే అందుకు సరికొత్త తార్కాణం.

1958 జనవరి 1వ తేదీ నుంచి అణు,హైడ్రోజన్ అస్త్రాల పాటవ పరీక్షలను ఆపటానికి సోవియట్, అమెరికా, బ్రిటన్ దేశాలు మూడూకలిసి వాగ్దానం చేయాలని పై తీర్మానం విజ్ఞప్తి చేసింది. తూర్పు, పశ్చిమ జర్మనీల భూభాగంపైన అణు, హైడ్రోజన్ ఆయుధ స్థావరాలను నెలకొల్పరాదని వార్సాసంధి, అట్లాంటిక్ కూటమి రాజ్యాలమధ్య నిరాక్రమణసంధి జరగాలని కూడా సుప్రీంసోవియట్ సూచించింది.

సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో ప్రసంగిస్తూ నిరాయుధీకరణ సమస్యలో ఏర్పడిన ప్రతిష్టంభనను పరిష్కరించడానికి ఐరాస ప్రత్యేక సమావేశాన్నగాని, లేక అంతర్జాతీయ మహాసభనుగాని జరపాలని సూచించారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు కృశ్చేవ్ ప్రసంగిస్తూ, ప్రస్తుత ప్రపంచంలోని యథాతథ పరిస్థితిని వాస్తవ దృష్టితో గుర్తించాలని పశ్చిమ రాజ్యాలకు విజ్ఞప్తి చేశారు. మానవ సమాజ భవిష్యత్తు యుద్ధాలద్వారా నిర్ణయం కాదనీ సోషలిస్టు పెట్టుబడిదారీ వ్యవస్థలలో ఏది ప్రజలకు సుఖజీవనం కల్పిస్తుందనే ప్రాతిపదిక మీదనే నిర్ణయించబడుతుందనీ స్పష్టంచేశారు. అమెరికా-సోవియట్ దేశాలు శాంతిస్థాపన నుపయోగపడే ప్రత్యేక ఒప్పందాన్ని కుదుర్చుకోవాలన్నారు సోవియట్ చేస్తున్న శాంతిప్రయత్నాలన్నీ విఫలమై మూడవ ప్రపంచ యుద్ధమేవస్తే, సోవియట్ యూనియన్ దురాక్రమణ దారులపై చావుదెబ్బ తీయగలదు సుమా అని కూడా హెచ్చరించారు.

సుప్రీం సోవియట్ తీర్మానం, సోవియట్ నాయకుల ప్రకటనలు; ప్రపంచశాంతిని సోవియట్ ఎంత గాఢంగా వాంఛిస్తున్నదో తెలియజేస్తాయి. అంతేకాదు, సోవియట్ ప్రభుత్వం, 1958 బడ్జెట్‌లో రక్షణ వ్యయాన్ని 40 కోట్ల రూబుల్సు తగ్గించింది. 1955 నుండి నేటివరకు ఈ మూడేండ్లలో, మొత్తం 1580 కోట్ల రూబుల్సు మేరకు తన రక్షణవ్యయాన్ని తగ్గించుకున్నదని గుర్తించినప్పుడు, శాంతి స్థాపనకు, ప్రపంచ ఉద్రిక్తతను తగ్గించడానికి సోవియట్ ఎంతగా కృషిచేస్తున్నదో బోధపడగలదు.

కాని పశ్చిమరాజ్యాల వైఖరి ఇందుకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. ఇటీవల పారిస్‌లో ఉత్తర అట్లాంటిక్ కూటమి రాజ్యాలు సమావేశమైనాయి. అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సుదీర్ఘ చర్చల అనంతరం, పశ్చిమ యూరప్ దేశాలన్నీ, తమ దేశాలలో రాకెట్ అణ్వస్త్రాల నిల్వలను స్థాపించటానికి సూత్రప్రాయంగా అంగీకరించాయి. దాంతోపాటు నిరాయుధీకరణ సమస్యపై సోవియట్‌తో తిరిగి ప్రత్యక్ష సంప్రతింపులుజరపాలనికూడా అట్లాంటిక్ కూటమి తీర్మానించింది. ఒకవైపున యుద్ధప్రయత్నాలు, మరొకవైపున ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని మభ్యపరచటానికై శాంతి సంప్రతింపులు ఇదే-నేడు అమెరికానాయకత్వాన పశ్చిమ రాజ్యాలు అనుసరిస్తున్న విధానానికి ప్రాతిపదిక.

కాని ఇట్టి యుద్ధోన్మాద వైఖరివల్ల ప్రపంచ ప్రజలలోనేగాక అట్లాంటిక్ కూటమి రాజ్యాలలోనే నానాటికీ వ్యతిరేకత హెచ్చుతున్నది. నార్వే, డెన్మార్క్ ప్రభుత్వాలు, తమదేశాలలో అణ్వస్త్ర స్థావరాల స్థాపననకు అంగీకరించబోమని అట్లాంటిక్ కూటమి సమావేశంలోనే స్పష్టంగా ప్రకటించాయి నార్వే ప్రధాని మాట్లాడుతూ, "చాలా తక్కువసేనలు మాత్రమే ఉండే ఒక మండలాన్ని యూరపులో ఏర్పరచాలని, అట్టిమండలాన్ని స్థాపించడం ఉద్రిక్తత తగ్గడానికి దోహదం కాగలదని" సూచించారు. పశ్చిమ జర్మనీ ప్రధాని అడినోవర్ సోవియట్‌తో ప్రత్యక్ష సంప్రదింపులు ప్రారంభించాలని పిలిచారు. పశ్చిమ యూరప్ దేశాలు ఈ విధమైన ఒత్తిడి తెచ్చినందువలననే, అమెరికా సైతం సోవియట్‌తో విదేశాంగ మంత్రుల స్థాయిలో నిరాయుధీకరణపై చర్చలు జరపటానికి సూత్రప్రాయంగా అంగీకరించింది. లండన్‌లో నిరాయుధీకరణ ఉపసంఘం దీర్ఘకాల చర్చలు జరిపి ఎట్టి ప్రయోజనాన్ని సాధించలేక విఫలమైన పిమ్మట, అగ్రరాజ్యాల విదేశాంగమంత్రులు నిరాయుధీకరణ సమస్యపై చర్చించడం అవసరమని సోవియట్ ప్రతినిధి సూచించారు. ఆనాడు సోవియట్ సూచన కంగీకరించని అమెరికా ఈ నాడు అదే సూచనకు అంగీకరించటం, ప్రపంచ శాంతి శక్తుల ఒత్తిడి వల్లనేనని సుస్పష్టం.

పశ్చిమ యూరప్ దేశాలలో మాత్రమేగాక బ్రిటన్, అమెరికాలలోనుకూడాఇక్-మాక్మిలన్‌లు అనుసరిస్తున్న విధానం పట్ల వ్యతిరేకత హెచ్చుతున్నది. లేబరు పార్టీ నాయకుడు బెవాన్ కామన్స్‌సభలో ప్రసంగిస్తూ, మూడవ ప్రపంచ యుద్ధాన్ని నివారించాలనే లక్ష్యసాధనకై ఎట్టి ప్రయత్నాన్ని చేయడంలేదని కన్సర్వేటివ్ మంత్రివర్గాన్ని తీవ్రంగా ఖండించారు. న్యూజిలాండ్ ప్రధాని నాష్ ఒక ప్రకటనచేస్తూ నిరాయుధీకరణ సమస్యపై అగ్రరాజ్యాలు చర్చలు చేసి ఒప్పందాన్ని సాధించాలని ప్రపంచ శాంతిస్థాపనకు అది ఒక్కటే మార్గమని అన్నారు. అమెరికాలోని డెమొక్రటిక్ పార్టీకి చెందిన సెనెటర్లు పెక్కుమంది, ఐసెన్‌హోవర్ విధానాన్ని ఖండిస్తున్నారు.

కాని అమెరికన్ సామ్రాజ్యవాదం, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఏమాత్రం గమనించక యుద్ధోన్మాద పథకాలను కొనసాగించుటకే యత్నిస్తున్నది. పశ్చిమ యూరప్‌లో అణ్వాయుధ స్థానరాలను ఏర్పరచడం అంటే, మూడవ ప్రపంచ యుద్ధంవైపు ఒక అడుగు వేయడమనే యెంచవలసి ఉంటుంది.

శాంతిని వాంఛించే ప్రపంచ ప్రజలందరూ ఏకమై, ఇట్టి యుద్ధోన్మాదవధకాలను భగ్నం చేయుటంద్వారానే, సుస్థిర శాంతిస్థాపన సాధ్యంకాగలదు.

శ్రీకాకుళం జిల్లాలో కరువు పరిస్థితులు

నివారించాలని రెవెన్యూబోర్డు సభ్యులకు రైతాంగం నివేదిక

చీపురుపల్లి, డిసెంబరు 15

శ్రీకాకుళం జిల్లాలో ఏర్పడిన కరువు పరిస్థితులను తొలగించాలని ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించిన రెవెన్యూబోర్డు సభ్యులు శ్రీ కె. అనంతరామన్ గారికి రైతులు నివేదికలు సమర్పించారు.

యీ నెల 11 తేదీని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూబోర్డు మెంబరు శ్రీ కాళహస్తం జిల్లా పర్యటన ప్రారంభించారు.

చీపురుపల్లిలో చుట్టు ప్రక్కల 6 గ్రామాల నుండి ప్రజలను సమీకరించి జిల్లా రైతుసంఘం నాయకత్వాన మెమొరాండం సమర్పించబడింది. దీనికి శ్రీ యమ్. అప్పారావుగారు నాయకత్వం వహించారు. పై అధికారికి యీక్రింది సమాచారం అందజేయబడింది.

ఈ తాలూకాలో దాదాపు 30 గ్రామాలున్నవి. తాలూకాలోని మొత్తంలో ఈ తాలూకాలో 1/3 భాగంపూర్తిగా దెబ్బతిన్నది. 2/3 భాగం కొంతవంట మాత్రం పండింది. పూర్తి పంట ఎచ్చటా లేదు. ఆదిలో వర్షాలులేక సకాలంలో ఊభాలు కాలేదు. సరిగా పొట్టదశలోనే నీరు లేక యీ విధంగా నష్టం జరిగింది.

ఇక మెట్ట పంటలు: పేరుకెనక భూమిలోనే ఉండిపోయింది. జనుము అదిలో వర్షాలు లేక పెరగలేదు. ఆబాదులో వర్షాలులేక కొన్నిచోట్ల నీలవు ఉండిపోయాయి. తీసినచోట్ల ఊరకేయుటకు నీరులేదు. ఇక చోడి, ఉలవ, జొన్నచేలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

ముఖ్యమంత్రి గారు యీ నెల మొదటి వారంలో ఇక్కడ పర్యటించారు. రెండోరోజు అధికారులు తొందరలో ఏకో తమకు తోచిన విధంగా లెక్కలు తయారుచేసి వారి ముందు పెట్టారు. వాటిపై ఆధారపడి మంత్రిగారు యీతాలూకాలో పరిస్థితిని చోట్లనుజరిగానే యున్నదిగాని విశేషించిపోయినట్టుగలేదనిసెలవిచ్చడ-వల్ల యీతాలూకా ప్రజలకున్యాయంజరగలేదని విచారించబడింది.

ఆ మెమొరాండంలో యీ క్రింది కోర్కెలు నెరవేర్చాలని కూడా కోరబడింది.

1. ఈ తాలూకాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి.

2 తాలూకా అంతటా కరువు పనులు ప్రారంభించాలి. అవసరమగు చోట్ల చెరువు మరమత్తులు చేయించాలి. క్రొత్త నీటి వనరులు పరిశోధించి నిర్మించాలి.

3. శిస్తు బకాయిలు, తక్కావీ, వ్యవసాయశాఖ అప్పులు అన్ని యుద్ధాన్ని నివారించాలనే లక్ష్యసాధనకై ఎట్టి ప్రయత్నాన్ని చేయడంలేదని కన్సర్వేటివ్ మంత్రివర్గాన్ని తీవ్రంగా ఖండించారు. న్యూజిలాండ్ ప్రధాని నాష్ ఒక ప్రకటనచేస్తూ నిరాయుధీకరణ సమస్యపై అగ్రరాజ్యాలు చర్చలు చేసి ఒప్పందాన్ని సాధించాలని ప్రపంచ శాంతిస్థాపనకు అది ఒక్కటే మార్గమని అన్నారు. అమెరికాలోని డెమొక్రటిక్ పార్టీకి చెందిన సెనెటర్లు పెక్కుమంది, ఐసెన్‌హోవర్ విధానాన్ని ఖండిస్తున్నారు.

కాని అమెరికన్ సామ్రాజ్యవాదం, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఏమాత్రం గమనించక యుద్ధోన్మాద పథకాలను కొనసాగించుటకే యత్నిస్తున్నది. పశ్చిమ యూరప్‌లో అణ్వాయుధ స్థానరాలను ఏర్పరచడం అంటే, మూడవ ప్రపంచ యుద్ధంవైపు ఒక అడుగు వేయడమనే యెంచవలసి ఉంటుంది.

శాంతిని వాంఛించే ప్రపంచ ప్రజలందరూ ఏకమై, ఇట్టి యుద్ధోన్మాదవధకాలను భగ్నం చేయుటంద్వారానే, సుస్థిర శాంతిస్థాపన సాధ్యంకాగలదు.

రెవెన్యూబోర్డు సభ్యుని సమాధానం

విజ్ఞప్తులకు సమాధానమిస్తూ, రెవెన్యూబోర్డు సభ్యుడు, మందుగా ఇరిగేషన్ పౌకర్యాలు కలిగించాలని జిల్లా అధికారులకు చెప్పారు. ఈ విషయంలో రైతులు బోరేవారికి కంట్రాక్టు యిమ్మన్నారు. కొండవాగులకు అడ్డకట్టలుకట్టి చెరువులకు నీరు మళ్ళించ పీలయ్యేపనులు పదిరోజులు చేయిస్తామన్నారు. మిగతా విషయాలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తానని హామీ యిచ్చారు.

తాను ప్రయాణంచేసి వచ్చిన దారి పొడవునా జనుము, ఉలవ పంటలు ఎలా నిలువునా పాడైదన్నవో చూశానని చెప్పారు. గ్రామాధికారులను, ప్రజలను అడిగి సమాధానాలు సేకరించి వచ్చిన నివేదికపై వీరిక్షుణ్ణంగా పరిశీలించగలదని జిల్లాలో ముఖ్యమంత్రి ప్రకటనతో వచ్చిన నిస్పృహ కొంత తొలగిందనే చెప్పాలి. కాని అంతటితో ఊరుకోక "తాలూకా కరువునివారణకమిటీని ఎన్నుకొని ఆందోళన చేయాలని రాయబారంలో పాల్గొన్నవారు ఒక నిర్ణయానికి వచ్చారు.

తెక్కలిలో

రెవిన్యూబోర్డుసభ్యులు ఎస్. కె. అనంతరామన్ బిరోజుల్లో తెక్కలి, సోంపేట, ఇచ్ఛాపురం తాలూకాలు పూర్తిగాను, పాతపట్నం, పరవస్సపేట, చీపురుపల్లి తాలూకాల్లో కొన్ని ప్రాంతాలు మాత్రమే పరిశీలించారు. పూరూరు పాడ గ్రామాలు విపరంగా పరిశీలించారు. కొన్నిగ్రామాల్లో త్రాగుటకు మంచినీటి కొరత ఏర్పడిందన్నారు. తను చూసిన తాలూకాల్లో తెక్కలి, తదుపరి సోంపేట తాలూకాలో విపరీతంగా వైరులు పూడైపోయిన పన్నారు. అందుచేత తెక్కలి, సోంపేట తాలూకాలో స్థానికాధికారులకు డిసెంబరు "శక్తి" పనూర్పు ఆపివేయాలని జిల్లాకలెక్టరుగారికి ఉత్తర జారీచేయబడింది. క్షామప్రాంతాల్లో రైతులకు - కూలీలకు పనులను కల్పించేందుకు మైనరు ఇరిగేషను మరమ్మత్తులన్నీ ఆయకట్టు దార్లకే యిస్తానని హామీ యిచ్చారు. క్షామ ప్రజానీకాన్ని యే రూపంలో, ఎంతవరకు ఆదుకోవాలో హైద్రాబాద్ వెళ్ళి నిర్ణయిస్తానన్నారు.

రాయలసీమలో కౌతుకం

ఈ నెల 6వ తేదీన అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం తాలూకా జెస్తరపల్లి గ్రామ కమ్యూనిస్టుపార్టీ బహిరంగ సభ జరిగింది. ఈ సమావేశంలో తాలూకా మహాసభ సమీక్షగ్రామశాఖా కార్యదర్శి సభ్యుల ఎన్నిక జరుపబడెను. గ్రామశాఖా కార్యదర్శిగా బి. శ. పాను మంతప్పగారు ఎన్నికబడ్డారు. మరి 5 మంది కౌన్సిల్ సభ్యులుకూడా ఎన్నుకోబడ్డారు. గ్రామ కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు అద్దెకు ఏర్పాటుచేయబడింది. తదుపరి ఈ క్రింది తీర్మానములు చేయబడ్డాయి.

1. కల్యాణదుర్గం తాలూకాలో వర్షాలు సరిగాలేక పడనందువల పంటలు పూర్తిగాపోయినవి. గాన ఈ తాలూకాను కరువు ప్రాంతముగా ప్రకటించాలి.

2. శిస్తు రెమిషన్ యిచ్చి, తక్కావీ అప్పులు నిలుపుదల చేయవలెను.

మార్కాపురం

డిసెంబరు 15వ తేదీన కర్నూలుజిల్లా మార్కాపురం తాలూకా దూపాటి గ్రామంలో తాలూకా రైతుసంఘం గోను పాపిరెడ్డి (తాలూకా రైతుసంఘ అధ్యక్షులు) గారి అధ్యక్షతన సమావేశమై తాలూకా క్షామపరిస్థితిని గూర్చి చర్చించింది.

అనావృష్టి వలన తాలూకాలో పూర్తిగా పెట్టుబడైన దెబ్బ తిన్నవి ఏఒక్క చెరువు క్రింద కూడా పూర్తి పంట పండలేదు. ధరలు రోజురోజుకు విపరీతముగా పెరుగుతూ యున్నవి. ప్రజానీకం చేయుటకు కూడా పనులులేవు. అందువల్ల ప్రజానీకము యితరజిల్లాలకు వలసపోతూ యున్నారు. ఇదివరకే కొందరు పోయినారు. కాన ప్రభుత్వము తక్షణమే యీ తాలూకాను కరువుప్రాంతముగా ప్రకటించాలని తాలూకారైతు సంఘము ఏకగ్రీవముగా తీర్మానించినది.

తాలూకాలోని మెట్ట భూములు కన్నింటికీ ఈ సంవత్సరము శిస్తుమాఫీ చెయ్యాలి. మైనరు ఇరిగేషను రిపేర్లు అన్ని చేయించాలి. ఇదివరకు జేసిన మట్టిరోడ్లను ముఖ్యమైనవాటిని కంకరరోడ్లుగా మార్చియించాలి. సదుకంట్రాక్టు పనులు సొసైటీలద్వారా చేయించాలి. ఆహారపదార్థాలను చౌకడిపోలద్వారా అమ్మించాలి.

పాత రుణాల వసూలు వాయిదా వేస్తూ కొత్త అప్పులు మంజూరు చెయ్యాలి.

యర్రగొండపాలెం ఫిర్కాలో ముప్పాతిక ప్రజానీకాన్ని కరువు-కాటకాలు దూరముచేయుటకు వాగు చెక్కను తక్షణమే నిర్మించాలి.

పై తీర్మానములను తాలూకా కమిటీ ఏకగ్రీవముగా తీర్మానించినది.

గుంటూరు జిల్లాలో

డిసెంబరు 11 వ తేదీ రాత్రి నరసరావుపేటతాలూకా కొమ్మాలపాడులో శ్రీ షేక్ బాదర్‌మస్తాన్ సాహెబ్ గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. సభలో తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శులు శ్రీ పెదపల్లి త్రిరాములుగారు ఉపన్యసించారు. ఉపన్యాసాల అనంతరం యీ దిగువ తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదించడమైనది.

తీర్మానం

వర్షాలు లేనందువలన కొమ్మాలపాడు ఫిర్కాలో కరువుపరిస్థితులు ఏర్పడినవి. యిదురుపైరులు వర్షాలు లేక తెగుళ్ళు, మిడతపోటుతో దెబ్బతిని పోయాయి. పైరుపంటలు ఎదలు కూడా పడలేదు. ఇరిగేషన్ చెరువులు ఎండిపోయినందున మాగాణి పూర్తిగా దెబ్బతిన్నది. కూలీలు, బీద ప్రజలు పనులు దొరకక పొట్ట చేత బట్టుకొని అందినచోటికల్లా వలసలు పోతున్నారు. పశువుల మేతకు నానాయిబ్బంది పడుతున్నారు. ఇనుక దిగుమతిదారులలో ప్రభుత్వం సహాయపడవలెననియీసభవారు కోరుతున్నారు.

—క్రిందటి సంవత్సరం శిస్తు బకాయిలు, తక్కావీ అప్పులు వసూళ్ళు నిపుణులచేయాలి.

—ఈ సంవత్సరం పూర్తి శిస్తు రిమిషన్ యివ్వాలి.

—పశువులకు మేత, తిండిగింజలు కొనుక్కోటానికి కరువు అప్పులు మంజూరు సంవత్సర వాయిదాలలో తీర్చుకునేలాగు యివ్వాలి

—స్వంత భూములు పెద్దగాలేని బీదప్రజలకుకూడా కొద్దిపాటి అప్పులు యిచ్చి వాయిదాలమీద వెల్లించుకోవాలి.

—ఉన్నచోట్ల అడవి పుల్లరి రద్దుచేయాలి. ఫారెస్టు ప్రాంతాలలో మేత తెచ్చుకోటానికి పుల్లరిలేకుండా పర్మిట్లు యివ్వాలి.

—ఆయా గ్రామాలలో రోడ్డు పనులు, చెరువు మరమ్మతులు బకయిరా కరువు పనులు కల్పించాలి.

—గ్రామానికొక చౌకడిపోను ఏర్పాటుచేసి రూపాయకు జొన్నలు 3 శేర్వులు, బియ్యం మానెడు యివ్వాలి.

—కొమ్మాలపాడు ఫిర్కాను తక్షణమే డెవలప్‌మెంటు బ్లాకులో చేర్చించాలి.

తాలూకా ప్లీనం తీర్మానం

నర్సరావుపేట తాలూకా కమ్యూనిస్టుకమిటీ విస్తృతసమావేశం చిలకలూరిపేటలో ఈనెల 14వ తేదీనపరిధ్యాన్నం 2 గం.లకు శ్రీ చంద్రపట్ల రామలింగం గారి అధ్యక్షతను సమావేశమైంది. కేంద్ర కమిటీ నిర్మాణ మార్పులను చర్చించి, జిల్లా విస్తృత సమావేశానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

అమెరికాలో రిజర్వుబ్యాంకు గవర్నరు ప్రకటనలు

రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరం: ఆర్థిక మంత్రి సమర్థన

న్యూఢిల్లీ, డిసెంబరు 21

భారత ప్రభుత్వ పారిశ్రామిక విధానానికి విరుద్ధంగా రిజర్వుబ్యాంకు గవర్నర్ అమెరికాలోచేసిన ప్రకటనలపై నేడు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు.

ప్రశ్నలకు శ్రీ కృష్ణమాచారి జవాబు చెపుతూ రిజర్వుబ్యాంకు గవర్నర్ చేసిన ప్రకటనల్లో తప్పేమీ కనపడటంలేదన్నారు. అయినా ఆయన ప్రభుత్వ అధికారికాదు కాబట్టి ప్రభుత్వ విధానాలను విమర్శించే హక్కు రిజర్వుబ్యాంకు గవర్నర్‌కు గలదని అన్నారు.

స్వతంత్ర సభ్యుడు శ్రీ హెచ్. డి. రాజాలేవదీసిన ఈ సమస్యపై రాజ్యసభలో నేడు అరగంటసేపు చర్చజరిగింది. ఇంతకు ముందు ఈ సమస్యపై ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా లేవనీ, అందువలన ఈ సమస్యపై ఆర్థికమంత్రి అభిప్రాయాలను తెలుసుకొనగోరుతున్నామని శ్రీ రాజా అన్నారు.

రిజర్వుబ్యాంకు గవర్నర్ ప్రకటనలు ప్రభుత్వ ప్రస్తుత పారిశ్రామిక విధానాలను త్రోసిపుచ్చే విధంగా వున్నాయని ఆయనన్నారు.

శ్రీ కృష్ణమాచారి సమాధానం చెబుతూ ఇలా అన్నారు:

రిజర్వుబ్యాంకు ఉన్నతాధికారులుగల ఒక స్వతంత్ర సంస్థ ప్రభుత్వాన్ని విమర్శించడానికి, ప్రభుత్వ విధానాలను విమర్శించడానికి గవర్నర్‌కు హక్కున్నది. విధానాల విషయమై ప్రభుత్వం కొన్ని ఆదేశాలను జారీ చేస్తుంది. రిజర్వుబ్యాంకుగవర్నర్ వాటిని అనుసరించి వ్యవహరించాలి. అయితే ఆయనకేవే అభిప్రాయాలనుకలిగివుండవచ్చు అని అలా వుండనీయండి. రిజర్వుబ్యాంకుగవర్నర్ అమెరికాలో చేసిన ప్రకటనలు మన ప్రభుత్వ పారిశ్రామిక విధానంలోని సిద్ధాంతాలకు విరుద్ధంగాలేవు. గవర్నర్ మన విధానాన్ని వివరించారు. ఆ వివరణలో కూడా ప్రభుత్వ విధానాలకు విరుద్ధమైన దేమీలేదు. ఇంక ఆర్థికమంత్రికి విదేశాంగ విధానంతోసహా ప్రభుత్వ విధానాలన్నింటిపై విదేశాల్లో ప్రకటనలు చేసే అధికారంగలదా అని మీరు ప్రశ్నించవచ్చు. అలా ప్రకటనలు చేయడానికి పూర్తిగా హక్కున్నదని నేను స్పష్టం చేయదలచాను.

శ్రీ భూపేష్‌గుప్త: మీరు ప్రకటనలు చేయడానికి మాకు అభ్యంతరం లేదు. మేము ఫిర్యాదు చేసేదల్లా మీరు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడారని మాత్రమే.

శ్రీ కృష్ణమాచారి: మీరు ప్రభుత్వంలోవున్నట్లే మాట్లాడుతున్నారు. నిజానికి మీరు ప్రభుత్వంలోలేరు. ప్రభుత్వ విధానాలను రూపొందించేది మేము. వాటిని గురించి మాట్లాడే హక్కు మీకుంది.

ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా చేసేమైనా మాట్లాడివుంటే ఆ విషయమై ప్రభుత్వం న్యాయం చేయడుగుతుంది. ప్రభుత్వ సత్ప్రవర్తనకు రక్షణనిలవలే మీకు (శ్రీభూపేష్) నన్ను అడిగే హక్కులేదు.

శ్రీ భూపేష్‌గుప్త: విదేశాంగ విధానాన్ని ఇక్కడసభలో అంతా బలపరిచారు...

శ్రీ భూపేష్‌గుప్త చెప్పేదిపూర్తిగా వినకుండానే మరల శ్రీకృష్ణమాచారి మాట్లాడుతూ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని బలపరుస్తున్నామని చెప్పేవారి నిజాయితీని తాము నమ్మడం లేదన్నారు. బలపరుస్తున్నామని చెబుతూనే రహస్యంగా దానిని దెబ్బతీయడానికి యత్నిస్తున్నారన్నారు.

శ్రీ గుప్త: మన ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని దెబ్బతీస్తున్నది మీరే.

శ్రీకృష్ణమాచారి మాట్లాడుతున్నంతసేపు శ్రీ గుప్త మధ్య మధ్య వ్యాఖ్యానం చేస్తూనే వున్నారు. చివరికి శ్రీ కృష్ణమాచారి ఇలా అన్నారు:

"మనిద్దరం (తాను, శ్రీ భూపేష్‌గుప్త) కేవుని దయవలన బడ్జెట్ సమావేశంలో ఈసభలోనే వుంటే నాకెత్తిమీద ఇన్ని రాళ్ళు వేయడానికి మీకు అవ్వడు చక్కటి అవకాశం వుంటుంది. అయితే నాకు చాల గట్టి తలకాయ వుందిలే.

ముంద్రా కంపెనీకి "రిసీవర్" నియామకం

కాన్పూర్, డిసెంబరు 21

ముంద్రాగ్రూపు కంపెనీలలో ఒకటైన బ్రిటిషు ఇండియా కార్పొరేషన్ వ్యాపార వ్యవహారాలన్నింటినీ నిర్వహించేందుకు స్టేట్ బ్యాంకు సీనియర్ అధికారులలో ఒకరైన శ్రీ హరిచరణ ఖన్నాను రిసీవరుగా నేడు కాన్పూర్ సివిల్ జడ్జి శ్రీ అశ్వనీ ప్రసాద్ శ్రీ వాత్సవాను నియమించారు.

జీవిత భీమా కార్పొరేషన్ ముంద్రా గ్రూపుకు చెందిన కంపెనీలలోనే ఇటీవల వాటాలను కొనడం, ఆ విషయమై లోక్‌సభలో సభ్యుల తీవ్రమైన ఆక్షేపణలు తెలపడం పాఠకులకు విదితమే.

బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ పైనా, కంపెనీ డైరెక్టరైనా శ్రీ హరిదత్తా ముంద్రా, దల్లూత్, హెచ్. జె. క్రిస్టే, ఆర్. యల్. పాలెత్ గార్లపైన స్టేట్ బ్యాంకు పెట్టుకొన్న పిటీషన్ ఆధారంపేరుతోనే కాన్పూరు జడ్జీ ఈ ఆర్డరును పాస్ చేశారు.

శ్రీ అనంతశయనం అయ్యంగార్

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సభ్యత్వానికి రాజీనామా

న్యూఢిల్లీ, డిసెంబరు 20

లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో తన సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. ఆయన రాజీనామాను పార్టీ కార్యవర్గం నేడు ఆమోదించింది. అయితే ఆయన కాంగ్రెసు సంస్థలో సాధారణసభ్యుడుగా వుంటూనే వుంటారు.

ఈవిషయమై కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ అర్జునరికాశ్రీ ఒక పత్రికా ప్రకటన చేస్తూ యిలా తెలిపారు.

లోక్‌సభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ కాంగ్రెసులో సభ్యులే అయినప్పటికీ కతంలో కూడా ఆయన పార్టీ సమావేశ చర్చల్లో పాల్గొనడంలేదు. పార్టీ సభ్యుడుగా వ్యవహరించడం మంచిది కాదనే భావంతో ఆయన పార్టీసభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. తన రాజీనామాకు ఆయన తెలిపిన కారణాలకు పార్టీ కార్యవర్గసంతృప్తి చెంది,ఆయన రాజీనామాను అంగీకరించింది.

క్రైస్తవ మతాధిపతుల 'స్వంత సైన్యం'

'క్రిస్టోఫర్' విద్రోహ కార్యకలాపాలపై కేరళ న్యాయశాఖామంత్రి వివరణ

తిరువేంద్రం, డిసెంబరు 21

కేరళ మతాధిపతులు తమ స్వంత సైన్యంగా తయారుచేస్తున్నట్టు 'క్రిస్టోఫర్' గురించి నేడు కేరళ శాసనసభలో అనేక ప్రశ్నలుతేశారు.

న్యాయశాఖా మంత్రి శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్, ఒక కమ్యూనిస్టు సభ్యుని ప్రశ్నకు సమాధానంయిస్తూ ఈవంటి చర్యలను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తోందని అన్నారు. ఇంకా కుతీసంఘాలపనిచర్యలనుగురించి ప్రభుత్వం ఆలోచిస్తోందనీ, ఈ సంస్థ గురించి కేంద్రానికికూడా తెలియజేయదలిచామనీ ఆయన అన్నారు. ఈ సంస్థ 'జాతీయ విపత్తు' గా పరిణమించే పరిస్థితులున్నట్లు మంత్రి తెలియజేశారు.

ఇంతవరకూ తెలిసినసమాచారాన్ని బట్టి కొట్టాయం జిల్లాలో క్రిస్టోఫర్ దళ సభ్యులు 14,598 మంది ఉన్నారనీ, త్రిచూర్ జిల్లాలో 30 మంది ఉన్నారనీ మంత్రి తెలియజేశాడు. ఈదళానికి మాజీ సైనికులు, మాజీ ఎమ్. ఎన్. పి. వారు చర్చి ఆవరణల్లో శిక్షణ యిస్తున్నారనీ, వీరికి క్రైస్తవమతాధిపతులు కావలసిన పెట్టుబడి అంతా యిస్తున్నారనీ అన్నారు. ఈ దళసభ్యులకు కర్రలు యిస్తారనీ అవసరమైనపుడు యిని కొట్లాటలకు వినియోగపడే విధంగా ఉన్నాయనీ అన్నారు.

ఈ విషయాలను ధృవపరుస్తారా అని అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ కృష్ణయ్యర్ సమాధానంయిస్తూ ఇందుకు సంబంధించిన వివరాలన్నింటినీ సభికులకు అందజేస్తామన్నారు. ఈ దళ సభ్యులు హింసాకాండ రెచ్చగొడుతున్న సమాచారం ప్రభుత్వానికి అందినదన్నారు. గూఢచారులు యిచ్చిన సమాచారాన్నిబట్టి ప్రభుత్వానికి ఈ విషయాలు తెలియాయనీ, కట్టంపల్లిలో 'క్రిస్టోఫర్' ఖర్చుపెట్టిన డబ్బు ఎంతో కూడా కాస్త సభ ముందు పెట్టగలమనీ అన్నారు.

శ్రీ పట్టం తానుపిళ్లై: ఈ సంస్థ ఎప్పుడు ఏర్పడింది?

మంత్రి: విద్యా బిల్లు వ్యతిరేకాందోళన సందర్భంలో ఏర్పడింది.

శ్రీ పిళ్లై: కట్టంపల్లికి ఎంతమంది క్రిస్టోఫర్ సభ్యులు కొట్టాయం జిల్లా నుండి వెళ్ళారో చెప్పగలరా?

మంత్రి: వ్యవధి కావాలి.

విమానప్రయాణం రేట్లు హెచ్చింపు

వైమానిక రవాణా కౌన్సిల్ సిఫార్సు

న్యూఢిల్లీ, డిసెంబరు 21

ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ ప్రయాణపు రేట్లను పెంచాలని వైమానిక రవాణా కౌన్సిల్ సిఫార్సు చేసింది. ఆదాయాన్ని

లేఖలు

సర్వీస్ కమీషన్, టైప్‌రైటింగ్ పరీక్షలు

మహాశయా!

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరీక్షలు ఈ నెల 27, 28 తేదీలలో జరుగుతాయని ప్రకటించారు. అదే తేదీలలో టైపు, షార్టుహాండ్ పరీక్షలు జరుగుతాయని హైదరాబాద్ సాంకేతిక పరీక్షాధికారి ప్రకటిస్తున్నారు. ఈ రెండు పరీక్షలకు అనేకమంది అభ్యర్థులు డబ్బు కట్టి పరీక్షలకు తయారవుతున్నారు. తీరా పరీక్షలకు హాజరై పోతున్న సమయంలో ఈ ప్రకటనలు వచ్చిపడ్డాయి. ఒకే ప్రభుత్వ ఆధ్వర్యం క్రింద పనిచేస్తున్న రెండు ప్రభుత్వ శాఖలు ఈ విధంగా ఒకే సమయంలో పరీక్షలు పెట్టి అభ్యర్థులను రుక్కట్టి పాలు చెయ్యడం శోచనీయం.

బోలెడు డబ్బుపోసి రెండు పరీక్షలూ తయారయిన తరువాత తీరా పరీక్షలకు హాజరుకేముందు అందులో ఏదో ఒక చానికే ఎంచుకునేటట్టు చేయడం ఘోరమైన విషయం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మానవతా కారుణ్య దృష్టితో వ్యవహరించి తెలంగాణా అభ్యర్థులు రెండుపరీక్షలకూ హాజరుకే విధంగా పరీక్షలను సర్దుబాటు చేస్తుందని ఆశిస్తాను

—యం. నాగిరెడ్డి,
సనత్‌నగర్, హైద్రాబాద్.

వెంట్రప్రగడ పంచాయితీ ఉపఎన్నిక

మహాశయా!

వెంట్రప్రగడ పంచాయితీ ఎన్నికలు జరిగి సవత్సరం అనుమానాలు దాటాయి. ఒక వార్డులో అప్పిట్లా ఆనందం అనే సభ్యుడు మరణించి సవత్సరం మూడుమాసాలయింది. కాని ఇంతవరకు ఎన్నిక ఎందుకు జరుపలేదు? పంచాయితీబోర్డు ప్రెసిడెంటు, ఎక్జిక్యూటివ్ ఆఫీసరు ఏంచేస్తున్నారు? లోకల్‌బోర్డు ఇన్‌స్పెక్టరు ఎందుకు తోక్యం కల్పించుకోలేదు? ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్యం అని అరచే ప్రభుత్వం, వారి ఉద్యోగులకు ఇటువంటి విషయాలు తెలియవా? తెలిసినా మనుగుడ సెట్టి ప్రజానీకాన్ని సుఖపెడతారా? ప్రజాస్వామ్యాన్ని కాపాడే ప్రభుత్వమయితే ఈ వార్డుకూ వెంటనే ఎన్నిక జరిపించండి.

—కొసరాజు ప్రసాదరావు,
వెంట్రప్రగడ.

దాడితోటి ఆస్పత్రిలో కాన్పుల కేసులు

మహాశయా!

తాడిపత్రి తాలూకాలోని దాడితోటి గ్రామానికి చుట్టు ప్రక్కల 15 మైళ్ళలో స్త్రీలకు ఏవిధమైన ప్రసూతి సౌకర్యంలేదు. గత ఆర్నెల్లలో చుట్టుప్రక్కల గ్రామాల్లో 188 కాన్పులు జరిగాయి. ఈ ప్రాంత ప్రజలకు ఉన్నదల్లా దాడితోటి గ్రామ ప్రభుత్వ ఆస్పత్రి ఒక్కటే. ఇచ్చట కూడా మంత్రసానిలేనందువల్ల కాన్పుల కోసం వెళ్ళే స్త్రీలు చాల ఇబ్బందిపడవలసివస్తున్నది. అధికారులు తగు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాం.

గార్లపాటి వెంకటరామన్న,
పంచాయితీ అధ్యక్షుడు,
పార్నపల్లె, పులివెందుల తాలూకా.

పంచాయితీబోర్డు ఎన్నికల ఫలితాలు

స్వర్ణ, డిసెంబరు 18

గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా స్వర్ణ పంచాయితీ బోర్డుకు శ్రీయుతులు ఆర శివరామయ్య, సూరా వెంకటేశ్వర్లు, తిరుమలశెట్టి వెంకయ్య, తిరుమలశెట్టి రామస్వామి, కట్టా ఏల్యా, పూరపాటి ప్రకాశరావు (8), తిరుమలశెట్టి వల్లయ్య, కోట సత్యనారాయణగార్లు సభ్యులుగాను శ్రీమతి తిరుమలశెట్టి చింపిరమ్మగారు మహిళా అభ్యర్థిగానూ, శ్రీ తిరుమలశెట్టి మాధవరావుగారు అధ్యక్షులుగానూ ఎన్నుకోబడ్డారు.

హనుమనగుత్తి

కడపజిల్లా, కమలాపురం తాలూకా హనుమనగుత్తి పంచాయితీబోర్డులో శ్రీయుతులు పోసా కొండారెడ్డి, పాలగిరిబాలసుబ్బారెడ్డి, బొద్దరపుగొల్లపల్లి, మోబూరి యల్లారెడ్డి, దేవగుడి ఓబయ్యగార్లు సభ్యులుగానూ, మహిళా సభ్యురాలిగా చలివింద్ల వెంకటమ్మగారు, బోర్డు అధ్యక్షులుగా చెమికలచిననుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ దుద్దేల కొండారెడ్డిగార్లు ఎన్నుకోబడ్డారు.

ఇండియా-చైనా మిత్రమండలి మహాసభ

ఆంధ్రశాఖ అధ్యక్షునిప్రకటన

అనంతపురం, డిసెంబరు 19

ఇండియా - చైనా మిత్రమండలి ఆంధ్రశాఖ అధ్యక్షులు శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారిలా ప్రకటిస్తున్నారు.

1958 జనవరి 31 తేదీనుండి ఫిబ్రవరి 2 వ తేదీవరకు ఇండియా చైనా మిత్రమండలి మూడవ జాతీయ మహాసభ బొంబాయిలో జరుగబోతున్నది.

ఇండియా - చైనా దేశాల ప్రజల మైత్రి అభివృద్ధి యగుతున్న కేటి పరిస్థితులలో ఈ సభజరగడం ఎంతో అవసరము. ఇండియా, చైనా దేశాల ప్రజలు ఒకరికొకరు తెలుసుకోవలసిన విషయములు చాలా వున్నవి.

చైనా సైద్ధాంతిక దళంతూడ మహాసభలో పాల్గొంటుంది. డిసెంబరు 31 తేదీలోగా ఆహ్వానించిన ప్రతినిధులలో ఈ దళం మహాసభ తరువాత పర్యటిస్తుంది.

రాజకీయ భేదాభిప్రాయములతో నిమిత్తం లేకుండా అందరుమహాసభలో పాల్గొనవలెనని కోరుచున్నాను. వివరాలకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయవలయును.

ఇండియా - చైనా మిత్రమండలి బొంబాయిబ్రాంచి నీలమేమంజల్ 350, లామింగ్‌టన్‌రోడ్-బొంబాయి-7.

సీతారాం మైకాగని తగాదా

లేబర్‌కమిషనర్ విచారణ

గూడూరు, డిసెంబరు 19

కలిచేడు సీతారాం మైకాగనిలో ఇంజను ఫైర్ మన్‌ను నిలిపివేసిన కేసునుగురించి మొన్న 12 వ తేదీన ప్రాంతీయ లేబరు కమిషనర్ శ్రీ హరిసింగ్‌గారు ఇక్కడ విచారణ జరిపారు. ఆంధ్ర మైకా వర్కర్సు యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ కొట్టి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సి. సి. సుబ్బయ్య సహాయ కార్యదర్శి జక్కుల ఆదినారాయణగార్లు, సీతారాం గని మేనేజరు వెంకటేశ్వర్లు ప్రస్తుత మేనేజరు బాలకృష్ణరావుగార్లు సాక్ష్యాలిచ్చారు.

ఈ నెల 4 వ తేదీ నుంచి పనిలోంచి నిలిపిన చంద్రగిరి రాఘవయ్యను 13 వ తేదీ నుంచి పనిలోపెట్టుకోవాలని నిలిపివేసిన రోజులకు జీతం కట్టి యివ్వాలనీ తీర్పు చెప్పారు.

తీర్పు ఒప్పందమీద యజమాని, కార్మిక, ప్రభుత్వ ప్రతినిధుల సంతకం పెట్టారు.

పరుచూరు ఐ. ఎల్. టి. డి. సంఘ సమావేశం

పరుచూరు, డిసెంబరు 18

ఆంధ్రాస్టేట్ ఐ. యల్. టి. డి. కంపెనీ పరుచూరు బ్రాంచి వర్కర్స్ యూనియన్ కార్యకర్త సమావేశం, యూనియన్ అధ్యక్షులు శ్రీ తులసి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను నిన్న జరిగింది.

ఇటీవల కంపెనీ యజమానులకు కార్మికసంఘమునకు జరిగిన ఒడంబడిక ప్రకారం కరువుబత్తెం మీద కూడా రూపాయకు అణా చొప్పున ఫండు పట్టుకొనాలని, పీస్ రేటు విధానమును వెంటనే పెంచాలని గ్రాట్యుటీ స్కీమును ప్రస్తుతం అమలు జరుపుచున్న శాసనముకన్న ఇంకా యెక్కువ పెంచవలసిందిగనూ, ఇటీవల పొన్నూరు ఐ. యల్. టి. డి. కంపెనీ యాజమాన్యం ఆమోదించిన ఫలితంగా నిరుద్యోగులయిన పద్నాలుగు మంది పర్మెంటు కార్మికులను తిరిగి పనులలోనికి చేర్చుకొని జీవనం సాగించవలసిందిగా కంపెనీని కోరుతూ తీర్మానించినారు. అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభకు, (ఎర్నాకులం) యూనియన్ ప్రతినిధిగా శ్రీ తులసి వెంకటేశ్వర్లుగారిని పంపుటకు తీర్మానించారు ఇటీవల అకాలమరణమునకు గురియైన కార్మికులకు విచారం తెలియజేస్తూ వారికుటుంబాలకు సానుభూతి ప్రకటించారు.

ట్రేడుయూనియన్ మహాసభకు కడప కార్మిక ప్రతినిధులు

కడప, డిసెంబరు 20

ఎర్నాకులంలో జరిగే అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు మహాసభకు కడపజిల్లా మోటార్ వర్కర్స్ యూనియన్, హోటల్ వర్కర్సు యూనియన్ల తరపున శ్రీ కె. వెంకట్రామిరెడ్డి, సి. సి. సుబ్బన్న, డి. బాలిరెడ్డిగార్లు ప్రతినిధులుగా కార్మికులనైన మొన్న 4 వ తేదీన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

విశాఖ రేవు కార్మికుల సమ్మె నోటీసు ఉపసంహరణ

కార్మికుల కోర్కెలకు అధికారుల ఆమోదం

విశాఖపట్నం, డిసెంబరు 19

విశాఖ రేవు కార్మికసంఘం రేపటి 4 వ తేదీన యిచ్చిన సమ్మెనోటీసులోని కోర్కెలపై సంప్రతింపులు జరిపే నిమిత్తం ఢిల్లీనుండి రవాణా మంత్రిత్వశాఖ ఉపకార్యదర్శి శ్రీ టి. ఎస్. పరశురామన్‌గారు, సీఫ్ లేబరు కమిషనర్ శ్రీ పి. యస్. మఖర్జీగారు యిక్కడికి ఈనెల 14 వ తేదీన వచ్చారు. యూనియన్ తరఫున సంప్రతింపులలో అధ్యక్షులు శ్రీ ఎం. వి. భద్రం, ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. భద్రమూర్తి శర్మ, పోర్టధికారి శ్రీ నాగులపల్లి అప్పారావుగారలు పాల్గొన్నారు. సెంట్రల్ కన్సీలియేషన్ ఆఫీసరు, సెంట్రల్ లేబర్ ఇన్స్పెక్టరు, పోర్టులేబరు ఆఫీసరు, కాంట్రాక్టుపోర్టు నిర్వహణాధికారి వగైరాలు కూడా సంప్రదింపులలో పాల్గొన్నారు.

వీటి ఫలితంగా రోజు కూలీలకు రేటు రూ 1-8-0 నుండి రూ 1-11- కు పెంచటానికి అంగీకరించారు. ఇది నవంబరు 16 నుండి అమలులోకి వస్తుంది. ఇతే క్యాజువల్ లేబరుకు యేడాదికి 4 రోజులు జీతంతో సెలవు యివ్వడానికి అధికారులంగీకరించారు. ఇతేతరగతి పనివారికి కొచ్చిన్ పోర్టులో 4 రోజుల సెలవు యిస్తూండగా, విశాఖ పోర్టులో యింతవరకు ఒక్కరోజు కూడా జీతంతో సెలవు లేదు. ఇది 1-1-58 నుండి అమలులోకి వస్తుంది.

పోర్టు కాపలా శాఖవారు పోర్టు క్వార్టర్సు నివాసశ్రీయం. యం. స్వామి కొనుక్కొన్న కర్రలను దొంగసొత్తు అనే అనుమానంతో స్వాధీనం చేసుకొని, తనిఖీ తర్వాత దొంగసొత్తు కాదని తేలినప్పటికీ కార్మికుడినికేవలం శుద్ధేశంతో పోలీసులకు అప్పజెప్పిన పుదంతంపై ఆ సొత్తు పోలీసులనుండి విడిపించి నదరు కార్మికుడి యింటివద్ద అప్పజెప్పాలని నిర్ణయించబడింది.

పనికాలంలో రాత్రులందు ఆరుబయటికి వచ్చి పనిచేయాల్సిన అవసరమున్న కార్మికులందరికీ ఉన్ని బనీన్లు యిచ్చుటకు అంగీకారం కుదిరింది. అలాగే నీళ్లవంత త్వరలో యూనీఫారాలు యివ్వటానికి అంగీకరించారు.

పోర్టు వుద్యోగులకు యిచ్చే వుచిత రైల్వే పాసులను, రాకపోకల ఖర్చులో వుద్యోగి మూడవవంతు భరించాల్సిన ప్రివిలేజి టికెట్ ఆర్డర్లను పెంచుటకు రైల్వేబోర్డుకు సిఫార్సులు రవాణా శాఖ నుండి వెళ్ళాయనీ, వారి ఆమోదం పొందడంలోనే అవి మంజూరు కాగలవనీ తెలియజేయబడింది.

తీర్పు కాలం పోర్టు సర్వీసులోవుండి కూడా చదువురాని కారణంగా వుద్యోగంలో ఖాయపర్చబడని వారికేసులను సత్వరం సానుభూతితో పరిష్కరించుటకు అంగీకారం కుదిరింది.

నాల్గవ తరగతి పోర్టు పనివారికి కూడా జబ్బు చేసినపుడు యింటివద్దకు పోర్టు డాక్టరు వెళ్ళి వైద్యసాయం అందజేయుటకు అంగీకరించబడింది. ఇంతవరకు యీ సౌకర్యం పోర్టులోని 8 వ తరగతి వుద్యోగులకు మాత్రమే వుండేది.

లోకడ యూనియన్ నిర్ణయం ప్రకారం 'ట్రేడ్ టెస్టు'కు హాజరుకాని పనివారందరు మళ్ళీ మందు టెస్టుకు పిలవబడతారు.

ఉద్యోగులకు ఛార్జీ షీటు యిచ్చే అధికారం ఏ తరగతి ఉద్యోగికి వుండాలనే విషయంపైనా, బరిమాలల విధింపు యిప్పుడు అమలులో వున్న సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్సు ప్రకారం నిషిద్ధం అనే విషయంపైనా, యూనియన్ గుర్తింపు పరతులను మార్చాలనే విషయంపైనా, పోర్టు విధించిన శిక్షను వెల్లడించకుండా పోర్టులోపలా ప్రవేశించాడన్న కారణంపేర లోకడ పనినుండి తొలగించబడ్డ కాపలాదారు బత్తిన సూర్యనారాయణను తిరిగి పనిలోపెట్టుకోవాలనేవిషయంపైనా, అయ్యంగారి కమిటీ రిపోర్టుప్రకారం 'సైజింగ్' అనే తవ్వోడ (డ్రెడ్జర్)ల ఇంజన్ పనివారలకు యివ్వాల్సినరూ10/-ప్రత్యేక అలవెన్సు విషయంపైనా, వివిధ అభివృద్ధి పనులపై పనివారలపై శిక్షతో కూడిన శిక్షణాచర్యలను తీసుకొన్న విషయాలపైనా యూనియన్, అందుకు సంబంధించిన కార్మికులు డెప్యూటీ సెక్రటరీ లేక స్థానిక అధికారులకు వేరుగా వ్రాసిన యెడల వాటిని సానుభూతితో పరిష్కరించగల మని అధికారులు తెలియజేశారు.

యూనియన్ పోర్టులోని 4 వ క్లాసుపుద్యోగులవాటికోసం సీనియారిటీ ప్రకారంగా 1-4-58 కి అంతకేయాలనీ, అటుపిమ్మట 3 నెలల కొకసారి వాటిలో మార్పులను తెలియబరుస్తూ వుండాలనీ అంగీకరించబడింది.

విశాఖపట్నాన్ని 'బి' గ్రేడ్ సిటీగా మార్చేవిషయం జీతాల కమీషన్‌కు వదలాలని, కార్మికవట్టాలను పోర్టులోని అన్ని తరగతుల పనివారికి వర్తింపజేయాలన్న విషయం చౌధురి కమీషన్ నివేదికదృష్ట్యా అమలుపర్చబడుతుందని నిర్ణయించబడింది.

పోర్టుక్వార్టర్సు కేటాయింపుల విషయంలోనూ, వుద్యోగాలకు మనుషులను వేసుకోడం, ప్రమోషను చేయడంలోనూ జరుగుతున్న అక్రమాలను, పోర్టుసొత్తును వ్యక్తులు కాజేస్తున్న విషయాలపైనా, గుర్తించబడ్డ ఉద్యోగులసంఘాలకు పోటీగా తలెత్తుతున్న సంఘాలలో స్థానిక అధికారులు మద్దతుకోరం నడుపుతున్న తీరును గురించి యూనియన్ రవాణాశాఖ డిప్యూటీ కార్యదర్శికి వ్రాయవలసిందని తెలియజేయబడింది.

మోటారు డ్రైవరు కుటుంబానికి పరిహారం

3500 రూపాయలు

గుంటూరు, డిసెంబరు 20

గుంటూరు లారీప్రమాదంలో దాసరి లక్ష్మీనారాయణగారు క్రిందటి నెల 11 వ తేదీన లారీప్రమాదంలో మరణించారు. గుంటూరు జిల్లా మోటారు వర్కర్సుయూనియన్ కృషిఫలితంగా కార్మిక నష్టపరిహార న్యాయస్థానం వారు వ్రయివరు కుటుంబానికి 3500 రూపాయలు నష్టపరిహారమున్నూ, 15 రూపాయలు ఖర్చులున్నూ ఇవ్వాలని లారీయాజమాని రావూరి కోటయ్యగారిపై తీర్పు చెప్పారు. ఈ సొమ్మును ఈ నెల 27 వ తేదీలోగా కోర్టులో జమకట్టవలసిందని ఉత్తర్వు వేశారు.

మానుకోటలో సేల్సుటాక్సు, ఇన్‌కంటాక్సు దొంగలు

అధికార్ల పట్టివేత

మానుకోట, డిసెంబరు 20

వరంగలుజిల్లా మానుకోటలోని మహాబూబియా రైస్‌మిల్లుకు చెందిన రికార్డులను స్థానిక అసిస్టెంటు కమర్షియల్ టాక్స్ ఆఫీసరు స్వాధీనం చేసుకోగా వాటిలో సేల్సు టాక్సు, ఇన్‌కంటాక్సులు ఎగగొట్టేందుకు ఉద్దేశించి వ్రాయబడిన 'డబుల్ ఎంట్రీ' పుస్తకాలు పట్టుబడినట్లు అధికార్లు వెల్లడిచేశారు. మిల్లువారుచేసిన వ్యాపారంపై రు. 32 వేలు మాత్రమే లాభం వచ్చినట్లు అధికార్లకు లెక్కలు చూపించగా, ఈ రికార్డులబట్ల లక్షరూపాయలు లాభంచచ్చినట్లు తెలుస్తున్నదట. అంతేగాక ఖమ్మం, వరంగల్ జిల్లాలో ఈ మిల్లుజమాఖర్చులు లేకుండా వ్యాపారంచేసిందనీ, అందుకు సంబంధించిన విషయంసేకరణకు అధికార్లు పూనుకొన్నట్లు తెలుస్తోంది.

మిల్లుభాగస్థుల మధ్య తగాదాలు ఏర్పడి ఒకరికి తెలియకుండా మరొకరు డబ్బు, ధాన్యం కైంకర్యం చేశారనే అనుమానంతో రికార్డులన్నీ తెప్పించి భాగస్థులు గోటు చీటీలద్వారా లెక్కలు రజువు చేసుకోవేందుకు పూనుకోగా పై అధికారి వచ్చి వాటిని స్వాధీనం చేసుకున్నారు. (వి. వి.)

తెనాలి మునిసిపల్ ఉపాధ్యక్షుని ఎన్నిక

తెనాలి, డిసెంబరు 19

ఇంతవరకూ తెనాలి మ్యూనిసిపాలిటీ ఉపాధ్యక్షులుగా వున్న శ్రీ దామెర్ల సుబ్బారావుగారు ఇచ్చిన రాజీనామాను మొన్న సమావేశమైన మునిసిపల్ కౌన్సిల్ అంగీకరిస్తూ, తిరిగి ఉపాధ్యక్షులుగా శ్రీ కొల్లూరు దామోదరరావుగారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. (ని. వి.)

ఆంధ్ర మున్సిపల్ గుమాస్తాల సంఘం

విజయవాడ, డిసెంబరు 20

ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ గుమాస్తాల సంఘం ప్రథమమహాసభ ఈ నెల 24-25 తేదీల్లో విజయవాడలో జరుగుతుంది. స్థానిక స్వపరిపాలన మంత్రి బ్రహ్మానందరెడ్డిగారు, స్వీకరణాశీశ్వరరావుగారు మున్నగువారు మహాసభకు వస్తారు.

భూసంస్కరణల అమలుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ జాప్యం

రామంచ సభలో శ్రీ వై. వి. కృష్ణారావుగారి నిరసన

సిద్దిపేట, డిసెంబరు 17

మెదకుజిల్లా కమ్యూనిస్టు కమిటీ విస్తృత సమావేశం సిద్దిపేటతాలూకా రామంచగ్రామంలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో శ్రీ కేవల్ కిషన్ అధ్యక్షతనజరిగింది. సిద్దిపేట, మెదకు, గజవెల్లి, నర్సాపురమతాలూకాలనుండి మొత్తం 30 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ప్రదేశ్‌కమిటీ తరపున శ్రీ వై.వి. కృష్ణారావుగారుపాల్గొన్నారు.

తొలుత కీ॥ శే॥ వాసిరెడ్డి భాస్కరరావుగారి వృతికి ప్రతినిధులు సంతాపం తెలిబుచ్చుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

శ్రీ కృష్ణారావుగారు పార్టీ నిబంధనావళికి కేంద్రకమిటీ సూచించిన మార్పులను వివరించారు. దీనిపై సభ్యులు చర్చించి కొన్ని సవరణలను సూచించారు.

జిల్లాలో పార్టీ పునర్నిర్మాణం కొరకు జరిగిన కృషిని సమీక్షించి ప్రజాసమస్యలను గురించి చర్చించి తగు నిర్ణయాలు చేశారు.

ఇంతవరకు సిద్దిపేట తాలూకాలో 400, మెదకుతాలూకాలో 265, నర్సాపురం తాలూకాలో 350, గజవెల్లి తాలూకాలో 300మందిపార్టీలోసభ్యులుగా చేరారు. ఈ సభ్యత్వాన్నుపురించి రాష్ట్ర మహాసభకు ఏడుగురు ప్రతినిధుల్ని ఎన్నుకున్నారు.

ప్రతినిధుల సమావేశానంతరం 14వ తేదీ రాత్రి శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

సభలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావుగారు ప్రసంగిస్తూ దేశాన్ని తీవ్రంగా ఎదుర్కొంటున్న ఆహార సమస్యా పరిష్కారం ప్రభుత్వము సత్వరమే భూసంస్కరణలు అమలు జరపడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. రైతాంగానికీ, వ్యవసాయ కూలీలకు భూములుపంచి, వారికి విరివిగా పరపతి సౌకర్యాలు కల్గించాలని, అధికంగా అప్పులివ్వాలని కోరారు. భూసంస్కరణల పేరడంలో జాప్యంచేస్తూ, భూస్వాములకు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వ విధానాన్ని విమర్శించారు. లావుని భూములగురించి నూటికి పదిమంతులు పశువుల మేతకై అట్టిపెట్టాలనే ప్రభుత్వ ఉత్తర్వును వివరిస్తూ పశువుల మేతకొరకు ఇంతతీవ్రంగా ఆలోచిస్తున్న కాంగ్రెసు ప్రభుత్వం మనుష్యుల తిండి మరచిందా అని ప్రశ్నించారు. గత శాసనసభలో ఆమోదించిన పన్నులను ప్రస్తావించి శక్తి కలవారిపై పన్ను ఎక్కువ, బీదవారిపై తక్కువ లాంటి విధానాన్ని అవలంభించాలని సూచించారు. రైతులు, కూలీలు, తమహక్కులను కాపాడుకోవడానికి రైతులు రైతు సంఘాల్లో, కూలీలు కూలీసంఘాల్లో చేరి తమ సంఘాలను బలపర్చుకోవాలంటూ ముగించారు.

బహిరంగసభానంతరం గజవెల్లి దళం గొల్లపల్లి, సాగుపేపాలు మొదలగు వైజ్ఞానిక ప్రదర్శనాలు ప్రదర్శించింది.

కడపమోటారు కార్మిక వివాద పరిష్కారం

కడప, డిసెంబరు 18

ఇక్కడి లక్ష్మీసరస్వతీరోడ్‌వేస్ కంపెనీలో పనిచేస్తున్న డ్రయివరు నజీర్ అహ్మద్, కండక్టరు వెంకటరమణగార్లను నోటీసు యివ్వకుండా యాజమానులు ఉద్యోగంనుంచి తొలగించారు. లేబరు ఆఫీసుగారు మొన్న 9 వ తేదీన ఈ వివాదాన్ని విచారించి ఉభయులకు చెరి రెండు నెలల జీతము పరిహారంగా ఇప్పించారు. కడపజిల్లా మోటారు వర్కర్సుయూనియన్ ఈ వివాదాన్ని లేబరు ఆఫీసరు దృష్టికి కొని వచ్చింది.

తణుకు పంచదార ఫ్యాక్టరీలో ప్రమాదం

తణుకు, డిసెంబరు 20

మొన్న 15 వ తేదీన తణుకు పంచదార ఫ్యాక్టరీలో టర్బయిన్ ఇరిపోయినందున ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు తగిలాయి. అందులో ఒకనిస్థితి ప్రమాదకరంగా వున్నట్లు తెలుస్తోంది.

టెక్నికల్ పరీక్షలు

పరీక్షాధికారి ప్రకటన

కర్నూలు, డిసెంబరు 20

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1958 ఏప్రిల్‌లో నిర్వహించే టెక్నికల్ పరీక్షలకు హాజరుకాగోరు అభ్యర్థులు 'పరీక్షఫీజు' 1958 ఫిబ్రవరి మొదటి తేదీలోగా పంపాలనీ ఆ తర్వాత ఫిబ్రవరి 16 వ తేదీలోగా పంపే ఫీజులో ఒక రూపాయి విలంబరుసుక్కమును కూడా జతచేసి పంపాలనీ ఫిబ్రవరి తర్వాత నుట్టే వాటిని అంగీకరించబోమని ప్రభుత్వ సాంకేతిక పరీక్షాధికారి తెలియజేస్తున్నారు.

విజయవాడ పట్టణపత్రికా సంపాదకుల సమావేశం

విజయవాడ, డిసెంబరు 21

విజయవాడ పట్టణంలోని పత్రికా సంపాదకుల సమావేశం జనవరి 5 వ తేదీ సాయంత్రం గం 4-30 లకు 'వాహిని' పత్రిక కార్యాలయంలో జరుగుతుంది.

ఈ సమావేశంలో పట్టణ పత్రికా సంపాదకుల సంఘం ఏర్పాటు చేయబడుతుందని సమావేశకర్తలు తెలియజేస్తున్నారు.

నాగాయిగుంట కాలనైజేషన్ సొసైటి

రిజిస్టరు చేయాలని నెల్లూరుజిల్లా వ్యవసాయకూలీ కార్యకర్తల సమావేశం తీర్మానం

ఆత్మకూరు, డిసెంబరు 20

నెల్లూరుజిల్లా వ్యవసాయ కూలీ కార్యకర్తలు శ్రీ సి. హెచ్. నరసింహారెడ్డిగారి అధ్యక్షతన ఆత్మకూరులోసమావేశమైనారు. పదకొండు తాలూకాలనుండి 40 మంది ప్రతినిధులు, 10 మంది సౌహార్ద ప్రతినిధులు హాజరైనారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీసంఘం కార్యదర్శి తురిమెళ్ళ గోవిందయ్యగారు హాజరైనారు. వివిధ తాలూకాలనుండి వచ్చిన కార్యకర్తలు ఆయా తాలూకాలలో సంవత్సరకాలంలో జరిగిన సంఘ కార్యకలాపాలను గూర్చి రిపోర్టు ఇచ్చారు.

సభ్యుల రిపోర్టుల అనంతరం శ్రీ గోవిందయ్యగారు ఆంధ్ర ప్రదేశ్‌లో కూలీసంఘాలు వివిధజిల్లాల్లో నిర్మాణ పరిస్థితి, కార్యకలాపాల గూర్చి వివరిస్తూ; సభ్యులు లేవనరించిన అనేక సందేహాలకు వివరంగా సమాధానాలిచ్చారు. మెట్టతాలూకాల్లో కూలీ సంఘాల నిర్మాణ కార్యకలాపాలవల్ల రైతుకూలీలమధ్య అనైక్యత ఏర్పడుతుందన్న అభిప్రాయం పొరబాటని. కార్యకర్తలు ఆయా పరిస్థితుల కనుగుణ్యమైన సమస్యలను, రైతుకూలీలకు సమిష్టిప్రయోజనాన్నిచ్చే అనేక సమస్యలను తీసుకొని ఎలా పని చెయ్యాలో వివరించారు.

జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ కాలేపాగారు జిల్లాసంఘ కార్యకలాపాలపై రిపోర్టు ఇచ్చారు.

జిల్లా అంతటా 3899 మందిని 7 తాలూకాల్లో సభ్యులుగా చేర్పించినట్లు, 54 గ్రామాలతో సంఘం సంబంధం కల్గివున్నదనీ నాల్గు గ్రామ కమిటీలున్నాయనీ, 13మంది తాలూకా కార్యకర్తలున్నారనీ, ఇప్పటికి కనుగొన్న సభ్యత్వ రసుం 67-4-0 అనీ కార్యదర్శి తెలియజేశారు.

సమావేశంలో నాగాయిగుంట బంజరు సాగుదార్లకు ప్రభుత్వ వాగ్దానం మేరకు 150 ఎకరాలను ప్రత్యేకించి ఇచ్చి, కాలనైజేషన్ సొసైటీని రిజిస్టరుచెయ్యాలని వారిల్లు సాగుదార్ల అనుభవంలో వున్న భూమిని వారికే పట్టాల కిచ్చి, రాజకీయబాధితులకు ప్రత్యామ్నాయంగా చూపాలని తీర్మానాలు చేశారు.

జిల్లా సంఘ నిర్మాణాన్ని పటిష్ఠపరచుటకు శ్రీయుతులు ఎస్. జేయయ్య (ప్రెసిడెంటు), సి. హెచ్. నరసింహారెడ్డి (వైస్ ప్రెసిడెంటు), షేక్ కాలేసా (కార్యదర్శి) 16 మందితో ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

సందికొట్టూరు తాలూకాలో కరువు

ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

పెనుగొండ, డిసెంబరు 17

సందికొట్టూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ విస్తృతసమావేశం ఈనెల 14, 15 తేదీలలో పెనుగొండ గ్రామములో శ్రీ ఎ. సుందరనరసయ్యగారి అధ్యక్షతన జరిగింది. సమావేశ ప్రారంభంలో ప్రజాకవి వాసిరెడ్డి మరణానికి సంతాపం ప్రకటిస్తూ, వారి స్మారక నిధికి రూ 10-0-0 పంపుటకు తీర్మానించారు.

తర్వాత తాలూకాపార్టీ కార్యదర్శి యం. సుబ్బారెడ్డిగారు రిపోర్టు యిస్తూ ఇప్పటికి 21 గ్రామాల్లో 230 మంది పార్టీసభ్యులు ప్రమాణం స్వీకరించారని ఇంకా 15 గ్రామాల్లో పార్టీనిపునర్నిర్మించాలని ఆ తర్వాత తాలూకాలో 300 మంది సభ్యులను తక్కువ కాకుండా వుంటారనీ చెప్పారు.

ప్రతి పార్టీ సభ్యుడూ తన శక్తికొద్దీ ఆదర్శంగా త్యాగంచేసి పార్టీ అప్పులు తీర్చడానికి ముందుకురావాలని, అంతేకాకుండా ప్రజానీకం దగ్గరికి వెళ్ళి పనులుచేసి పార్టీపురోభివృద్ధికి గుదిబండగా తయారైన అప్పులు తీర్చడానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత తాలూకాలో రు 4000/- పార్టీనిధి వసూలుచేయడానికి కోటాలు తీసుకోవడం జరిగింది. జిల్లా ప్లీనం సమావేశానికి 9 మంది ప్రతినిధులను ఎన్నుకొన్నారు.

తర్వాత యీ క్రింది తీర్మానాలు గావించబడ్డాయి.

తాలూకాలో వర్షములు సకాలములో పడనందున పేరుకనగ పంటపూర్తిగా దెబ్బతినడంవల్ల వ్యవసాయ కూలీలకు ఎలాంటి పనులు లేవు. వలసపోవడానికి సిద్ధమౌతున్నారు. కొన్ని ప్రాంతాలలో అప్పుడే వలస వెళ్ళుచున్నారు. కాన తక్షణం కరువు పనులు కల్పించి చౌకధాన్యం డిపోల ద్వారా కూలీలకు ధాన్యం అందించాలి.

ప్రభుత్వం వివిధ రకాల పన్నుల భారం రైతులపై మోపింది. దీన్ని అవసరంగా తీసుకొని కొన్ని గ్రామాల్లో గ్రామోద్యోగులు రైతుల దగ్గరనుండి అదనంగా డబ్బులసూలు చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణం సెం 18 రసీదు మేరకు వివరంగా ప్రతి రైతుకుపన్ను కట్టినప్పుడు రసీదు యిచ్చునట్లు వుత్తరువు చేయాలి.

మంచిర్యాల సిమెంటు ఫ్యాక్టరీ కార్మిక సంఘం

మంచిర్యాల, డిసెంబరు 18

మంచిర్యాల సిమెంటు ఫ్యాక్టరీ కార్మికసంఘ సర్వసభ్య సమావేశం మొన్న 8 వ తేదీన జరిగింది. యూనియన్ కార్యదర్శి శ్రీ బి. గంగారాం కార్మికుల కష్ట నిష్టురాలను గురించి ప్రసంగించిన తర్వాత ఫ్యాక్టరీ నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులనుపనిలోనుంచి తొలగించరాదనీ సిమెంటు ఫ్యాక్టరీకి కార్మికులు కావలసివచ్చినప్పుడు వారికి ప్రాధాన్యం

'యుద్ధాన్ని నిషేధించండి'

పశ్చిమరాజ్యాలకు క్రుశ్చేవ్ పిలుపు

ఒకవేళ యుద్ధం వస్తే దురాక్రమణదారుల పీచ మణచగలమని హెచ్చరిక

మాస్కో, డిసెంబరు 21

యుద్ధాన్ని నిషేధించవలసిందిగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి క్రుశ్చేవ్ నేడు పశ్చిమ రాజ్యాలకు విజ్ఞప్తి చేశారు. యుద్ధమే గనుక వచ్చినట్లయితే, సోవియట్ యూనియన్ దురాక్రమణదారుల పీచ మణచగలదని కూడా ఆయన హెచ్చరించారు.

సుప్రీం సోవియట్ సమావేశంలో ప్రసంగిస్తూ పశ్చిమరాజ్యాల నుద్దేశించి ఆయన ఇలా అన్నారు:

"మనం ప్రపంచంలో యథాతథ పరిస్థితిని గుర్తించుదాం. ఒకరి వ్యవహారాల్లో మరొకరం జోక్యం చేసుకోకుందాం. మన సమస్యలను యుద్ధంద్వారానూ, శాంతి మార్గాలద్వారా పరిష్కరించుకోవాలి.

"భవిష్యత్తునిర్ణయించేదియుద్ధాలు, రాకెట్లు, హైడ్రోజన్ బాంబులవల్ల కాదు. మన రెండు వ్యవస్థలలో ఏది ప్రజలకు సుఖ జీవనం కల్పిస్తుందనే ప్రాతిపదికమీద భవిష్యత్తు నిర్ణయమవుతుంది.

"నిరాయుధీకరణలో పాటు ప్రపంచంలో మానవజాతిని పీడించే సమస్యలన్నిటినీ పరిష్కరించడానికి పెట్టుబడిదారీ, సోషలిస్టు జీవాల ప్రభుత్వాధినేతలు సమావేశం కావాలని మేము ప్రతిపాదించాం.

"ఇతర జీవాల ప్రయోజనాలకు భంగకలగకుండా అమెరికా - సోవియట్ యూనియన్‌ల మధ్య ఒప్పందాన్ని సాధించగలిగితే శాంతిస్థాపనకు ఉపకరించే ఫలితాలు తప్పక సమకూరగలవు.

"పశ్చిమ జర్మనీలో అణ్వస్త్రాలను ఉంచడం శాంతికి ప్రమాదం కలిగిస్తుంది.

"యుద్ధం వచ్చినట్లయితే, సోవియట్ యూనియన్ దురాక్రమణదారులనుచావుదెబ్బతీసి, వారిపీచమణుస్తుంది.

"రెండు వ్యవస్థల మధ్య ఒప్పందం కుదరని పక్షంలో, సోవియట్ యూనియన్ అయుధాలమీదతగుమోతాదులో డబ్బు ఖర్చుచేయడం తప్పనిసరి అవుతుంది.

"అమెరికా ఒత్తిడి ఫలితంగా విశ్వరాజ్య సమితిలో ఒక కొత్త నిరాయుధీకరణ సంఘం ఏర్పడింది. అయితే పాతదానికీ, కొత్తదానికీ భేదమేమీ లేదు.

"ఒక గ్రూపుజీవాల అభీష్టాన్ని ఇతరులపై రుద్దడానికి ప్రయత్నించే విధానం వాస్తవిక విధానం కాజాలదు. ఐ రా స సభ్యులందరి ప్రయోజనాలను దృష్టిలో పెట్టకోకపోవడం అవసరం."

లోపిక్ విస్ఫోటం 40వ వార్షికోత్సవాల సోషలిస్టు శిబిరం సమైక్యతా భావాన్ని ప్రదర్శించాలని క్రుశ్చేవ్ కోరారు. 12 దేశాల కమ్యూనిస్టుపార్టీల ప్రకటనపై యుగోస్లావియా సంతకం పెట్టకపోవడాన్ని ప్రస్తావించి, యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీకి, ఇతర కమ్యూనిస్టు వర్కర్ల పార్టీలకు సిద్ధాంతాలలో, విధానాలలో అభిప్రాయ భేదాలున్నవని, ఇది స్పష్టపరుస్తోందన్నారు. అయితే ఈ విభేదాలు తర్కించుకోవలసిన అంశం కూడా స్పష్టమేనన్నారు.

"భవిష్యత్తులో యుగోస్లావియా పట్ల మేము స్నేహ పూరిత సోషలిస్టు సంబంధాలనే అమలు జరుపుతాం. ఈ సమస్య ఇంతటితో అయిపోయిందనికాదు."

ప్రాక్పశ్చిమసంబంధాలను గురించి క్రుశ్చేవ్ ప్రసంగిస్తూ, మాస్కోలో మాజీ అమెరికా రాయబారి జాన్ డి. రాక్‌ఫెలర్, అమెరికన్ వార్తా పత్రిక యజమాని రండాల్ఫ్ హార్స్ట్, కెనడా విదేశాంగ మంత్రి సిడ్నీ స్మిత్ చేసిన ప్రకటనలను ఉదహరించారు. శాంతియుత సహజీవన విధానాలను బలపర్చేవారి సంఖ్య కల్పిత జీవాలలో ఇపుడు ఎక్కువవుతున్న దనడానికి ఈ ప్రకటనలు ఉదాహరణలన్నారు.

"జర్మనీ సమస్యను సామ్రాజ్యవాదులు ఏ విధంగా పరిష్కరించదలిచారు? తూర్పుజర్మనీని పశ్చిమజర్మనీలో మిళితంచేసి, ఉభయ ప్రాంతాలను దురాక్రమణ పూరితమైన అట్లాంటిక్ కూటమిలో చేర్చాలని వారు ప్రయత్నిస్తున్నారు" అనికృశ్చేవ్ ఖండించారు.

నిరాయుధీకరణకై ఒప్పందం అవసరం

గైట్‌స్కెల్ ఉద్ఘాటన

కొలంబో, డిసెంబరు 19

నిరాయుధీకరణ విషయమై సోవియటుతో తిరిగి సంప్రతింపులు ప్రారంభించేందుకు అట్లాంటిక్ కూటమి సిద్ధమైనట్లయితే చాల హర్షణీయం అని నిర్ణయించడం చాల హర్షణీయం అని బ్రిటిష్ పార్లమెంటు లేబరు పార్టీ నాయకుడు హ్యూగైట్‌స్కెల్ నేడిక్కడ అన్నారు.

ఆగ్నేయాసియా జీవాల్లో పర్యటిస్తూ గైట్‌స్కెల్ నిన్న కొలంబో వచ్చారు.

"ఈ సంప్రతింపులు తిరిగి ప్రారంభం కావాలని మేము చాల కాలంగా ఆందోళన చేస్తూ ఉన్నాము. అంతే కాదు. రక్షణ సన్నాహాలను బలపరుచుకుంటూ పోవడంకన్నా నిరాయుధీకరణ విషయమై ఒక ఒడంబడిక కుదుర్చుకోవడం చాల మంచిదని కూడా చెబుతూ వచ్చాము" అని ఆయన అన్నారు.

అణ్వాయుధ పాటవ పరీక్షలను ఆపివేయాలనీ, ఈ ఆపివేత తగిన అంతర్జాతీయ అజమాయిషీ క్రింద జరగాలనీ, సోవియట్ చేసిన ప్రతిపాదనకు పశ్చిమ రాజ్యాలు అంగీకరించి ఉండవలసిందని కూడా ఆయన అన్నారు.

నిరాయుధీకరణ సమస్యలో ఇతర రాజకీయ సమస్యలను ముడిపెట్టరాదని ఆయన అన్నారు.

టర్కీ ప్రధాని ప్రసంగానికి సిరియా నిరసన

డమాస్కస్, డిసెంబరు 21

ఉత్తర అట్లాంటిక్ కూటమి సమావేశంలో టర్కీ ప్రధాని అద్నాన్ మెండెరెస్ చేసిన ప్రసంగానికి సిరియా తీవ్ర ఆక్షేపణ తెలిపుతూ ఒక లేఖ అందించింది.

సోవియట్ యూనియన్ సిరియాలో సైనిక స్థావరాలను నెలకొల్పుతున్నదని మెండెరెస్ చేసిన ఆరోపణలను ప్రస్తావించి, యీ ఆరోపణలు నిరాధారం అన్న సంగతి టర్కీకి పూర్తిగా తెలుసును అని సిరియా ఆ లేఖలో పేర్కొంది.

టర్కీ ప్రస్తుతం సిరియా పట్ల అవలంబిస్తున్న విధానం అరబ్బులకు అంగీకార యోగ్యం కాదనీ, అందుకనే దాన్ని పునరాలోచించవలసిందనీ టర్కీని సిరియా అభ్యర్థించింది. పశ్చిమసిరియాను ప్రచ్ఛన్న యుద్ధానికి దూరంగా వుంచడమే ఉభయదేశాలకు శ్రేయస్కరం అని పేర్కొంది.

టర్కీ ప్రధాని మెండెరెస్ మొన్న సోమవారంనాడు కూటమి సమావేశంలో ప్రసంగిస్తూ సోవియట్ యూనియన్ సిరియాను ఆక్రమించి ఈజిప్టులో సన్నిహిత సహకారం నెరపుతున్నదని చెప్పారు.

సోవియట్ యూనియన్ సిరియాలో స్థావరాలను నెలకొల్పిన తర్వాత వాటిని ఇతర అరబ్బుదేశాలు ఎక్కువకాలం ప్రతిఘటించ గలవనుకోవడం చాలా ప్రమాదకరమైన కలమాత్రమేనని ఆయన అన్నారు.

ఆసియా అట్లాంటిక్ కూటమి యుద్ధ సన్నాహాల వ్యయం

పారిస్, డిసెంబరు 20

ఈ సంవత్సరం ఉత్తర అట్లాంటిక్ కూటమిలోని పదిహేనురాజ్యాలు యుద్ధ సన్నాహాలకోసం ఖర్చుచేసిన మొత్తం 29,798 కోట్ల రూపాయలని ఆ కూటమి అధికారులు చేసిన అంచనాలవల్ల తేలుతున్నది.

నిరస్త్రీకరణ సమస్యపై రష్యా ప్రతిపాదన

అంతర్జాతీయ మహాసభ జరపాలని సుప్రీం సోవియట్‌లో గ్రోమికో సూచన

మాస్కో, డిసెంబరు 21

నిరాయుధీకరణలో ఏర్పడిన ప్రతిష్టంభనను అంతం చేయడానికి ఐ రా స ప్రత్యేక సమావేశాన్నిగాని, అంతర్జాతీయ మహాసభనుగాని ఏర్పాటు చేయాలని సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీగ్రోమికో నేడు సుప్రీం సోవియట్‌లో సూచించారు.

సుప్రీం సోవియట్ ఉభయసభల సంయుక్త సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ బ్రిటన్, అమెరికాలు, అట్లాంటిక్ కూటమిలోని ఇతరదేశాలు తమ ఆయుధాల ఖర్చులను, తమ సైనిక బలాలను పెంచుకోవాలని ఒత్తిడి చేస్తున్నవని చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"నిరాయుధీకరణ సమస్యనుగురించి సోవియట్ ప్రభుత్వం ఆందోళన ప్రకటిస్తుంది. సోవియట్ ఎంత ప్రయత్నించినప్పటికీ ఈ సమస్యకు ఆచరణయోగ్యమైన పరిష్కారం కుదరలేదు. ఆయుధాల ఉత్పత్తిమీద, అణ్వస్త్రాలను నిల్వచేయడం మీద నిర్బంధాలు పెట్టడానికి బ్రిటన్, అమెరికాలు యిష్టపడకపోవడమే ఇందుకు కారణం.

"సోవియట్ ప్రతిపాదనలు అట్లాంటిక్ కూటమి విధానాలకు విరుద్ధమైనవుగనుక ఫ్రాన్స్, బ్రిటన్, కెనడా, అమెరికాలు ఆ ప్రతిపాదనలకు ఆక్షేపణలు తెలుపుతూ వచ్చాయి. సంవత్సరాల తరబడి నిరర్థకమైన సంభాషణలు సాగిస్తూ, వాటిచాటున ఆ దేశాలు ఆయుధోత్పత్తిని సాగించాయి.

"నిరాయుధీకరణ సమస్యకు పరిష్కారం కుదరనేరదని పరిస్థితులలో మనం సంభాషణలకు ఉపక్రమించితే ఎట్టి ఫలితం కలుగుతుందో ఊహించడం కష్టమేమీ గాదు. విదేశాంగ మంత్రుల సమావేశంవల్ల ఎట్టి ఫలితాలు సంభవిస్తాయో మీరే నిర్ణయించుకోవచ్చు".

పశ్చిమరాజ్యాలు తమ ప్రచార యుద్ధానికి స్వస్తిచెప్పాలని కోరుతూ గ్రోమికో ఇలా అన్నారు: "తమకు ఇష్టంలేని వ్యవస్థగల దేశాలపై బాంబులు వేయవలసిందిగా కోరే వారికి, ఇదే ప్రాతిపదికపై యుద్ధం ప్రారంభించిన హిట్లర్ ముఠాకు భేదం కలదా? పెద్దభేదం లేదు".

కాంగ్రెసు అధ్యక్షుడుగా తిరిగి శ్రీ ఢేబర్

గౌహతి, డిసెంబరు 20

శ్రీ ఢేబర్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈదేశ అధికారరీత్యా ప్రకటించారు. రెండు సంవత్సరాలపాటు ఆయన ఈ పదవిని నిర్వహిస్తారు.

ఈవిషయాన్ని కాంగ్రెసు అధ్యక్ష స్థానం ఎన్నికల నిర్వహణ అధికారి శ్రీకున్నారాయణ నేడిక్కడ ప్రకటించారు.

"ఇరియన్ సమస్యలో జోక్యం వద్దు"

అట్లాంటిక్ కూటమికి ఇండోనేషియా విదేశాంగ మంత్రి విజ్ఞప్తి

జకార్తా, డిసెంబరు 21

పశ్చిమ ఇరియన్ తగాదాలో జోక్యం చేసుకోవద్దని అట్లాంటిక్ కూటమికి ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో విజ్ఞప్తి చేశారు.

విదేశాంగ విధానాన్ని సమీక్షిస్తూ పార్లమెంటులో ఆయన నేడు ప్రసంగించారు. డచ్ యుద్ధనౌకల కార్యకలాపాలకు స్థావరంగా సింగపూర్ హార్బర్‌ను ఉపయోగించ నివ్వకపోవడం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన వెల్లడించారు. ఇరియన్ సమస్యలోకి ఆగ్నేయ రాజ్యాలను దింపి, సంఘర్షణా రంగాన్ని విస్తృతపరిచే ఉద్దేశం తమకు లేదన్నారు.

పశ్చిమ ఇరియన్ విముక్తికై ఏర్పర్చబడిన కేంద్ర కార్యాచరణసంఘం నేడు రద్దు చేయబడింది. ఇకమీదట జాతీయ భద్రతాసమితియే ఈ ఉద్యమాన్ని నడిపిస్తుంది.

మొత్తంమీద 49 డచ్ కంపెనీలను ఇండోనేషియా ప్రభుత్వ ఆధ్వర్యం క్రిందికి తెచ్చినట్లు "పియా" వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

రష్యా ఇచ్చిన 10 కోట్ల డాలర్ల రుణాన్ని రష్యన్ నౌకలను కొనడానికే ఉపయోగించదలచినట్లు వాణిజ్య మంత్రి మహమ్మద్ నజీర్ నిన్న పార్లమెంటులో తెలియజేశారు 1956 సెప్టెంబరులో రష్యాకు, ఇండోనేషియాకు జరిగిన ఒప్పందం ప్రకారం ఈ రుణం లభించింది.

కృష్ణా జిల్లాలో బస్ రేట్లు

హైదరాబాద్, డిసెంబరు 21

కృష్ణాజిల్లాలో బస్ జాతీయకరణ అనంతరం మైలుకు అయిదు నయా పైసల (9 పాత పైసలు) రేటు వసూలు చేస్తారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచార శాఖలో ప్రకటించారు. ఇంతవరకు తెలంగాణాలో మైలుకు 10 28 పాత పైసలు, కృష్ణా జిల్లాలో 7 పాత పైసలు రేటు ఉన్నది.

కామన్వెల్తు పౌరసత్వం

బిల్లుపై లోక్‌సభలో శ్రీ సాధనగుప్త విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 21

ఘానా, మలయా, సింగపూర్ పౌరులకు కామన్వెల్తు పరస్పర పౌరసత్వహక్కును విస్తరింపజేసే బిల్లుపై నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సాధనగుప్త మాట్లాడుతూ ఈ దేశాల పౌరులకు పరస్పర పౌరసత్వహక్కు యివ్వడానికి తాను ప్రతికూలం కాదనీ, కాని మన పౌరసత్వ హక్కుల్ని కానీ పౌరసత్వ ప్రాతిపదికపై ఉంచటం అవమానకరమనీ అన్నారు. మలయా, సింగపూర్‌లను ఈ జాబితానుండి తొలగించాలనీ, స్వతంత్ర విదేశాంగ విధానాలను ఈ దేశాలు అనుసరించక పోవడమే అందుకు కారణమని అన్నారు.

దేశీయ వ్యవహారాల శాఖ ఉపమంత్రి శ్రీమతి వయొలెట్ ఆల్వా తమ ప్రసంగంలో సింగపూర్, మలయాల రాజకీయ ప్రవర్తన విషయం తమకు అవసరంలేదనీ, కామన్వెల్తు పౌరులకు పరస్పర పౌరసత్వం యిచ్చే దృష్టితోనే బిల్లునుచూడాలనీ అన్నారు.

శ్రీ డి. సి. శర్మ (కాం), బిల్లును బలపరిచారు. చాలమంది సభ్యులు బర్మా, నేపాల్ దేశాలతో కూడా పరస్పర పౌరసత్వ ఏర్పాటు ఉండాలన్నారు. శ్రీమతి ఆల్వా సమాధానం యిస్తూ, ఆ రెండుదేశాలు యిష్టపడితే ఆ విషయాన్ని పరిశీలించవచ్చునన్నారు.

బిల్లును సభవారు ఆమోదించారు. కాంటెస్ట్ డఫన్ నిధి బిల్లునుకూడా సభవారు ఆమోదించారు. ఈ నిధిబిల్లు సూచించిన సూత్రాల ననుసరించి భారత - పాకిస్తాన్ల మధ్య పంపకం చేయబడుతుంది.

గనులు, ఖనిజాలు క్రమబద్ధంగా అభివృద్ధి చేయాలని సూచించే బిల్లు, దామోదర లోయ కార్పొరేషన్ (సవరణ) బిల్లులను కూడ సభవారు నేడు ఆమోదించారు.

"ఇరియన్ సమస్యలో జోక్యం వద్దు"

అట్లాంటిక్ కూటమికి ఇండోనేషియా విదేశాంగ మంత్రి విజ్ఞప్తి

జకార్తా, డిసెంబరు 21

పశ్చిమ ఇరియన్ తగాదాలో జోక్యం చేసుకోవద్దని అట్లాంటిక్ కూటమికి ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో విజ్ఞప్తి చేశారు.

విదేశాంగ విధానాన్ని సమీక్షిస్తూ పార్లమెంటులో ఆయన నేడు ప్రసంగించారు. డచ్ యుద్ధనౌకల కార్యకలాపాలకు స్థావరంగా సింగపూర్ హార్బర్‌ను ఉపయోగించ నివ్వకపోవడం బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన వెల్లడించారు. ఇరియన్ సమస్యలోకి ఆగ్నేయ రాజ్యాలను దింపి, సంఘర్షణా రంగాన్ని విస్తృతపరిచే ఉద్దేశం తమకు లేదన్నారు.

పశ్చిమ ఇరియన్ విముక్తికై ఏర్పర్చబడిన కేంద్ర కార్యాచరణసంఘం నేడు రద్దు చేయబడింది. ఇకమీదట జాతీయ భద్రతాసమితియే ఈ ఉద్యమాన్ని నడిపిస్తుంది.

మొత్తంమీద 49 డచ్ కంపెనీలను ఇండోనేషియా ప్రభుత్వ ఆధ్వర్యం క్రిందికి తెచ్చినట్లు "పియా" వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

రష్యా ఇచ్చిన 10 కోట్ల డాలర్ల రుణాన్ని రష్యన్ నౌకలను కొనడానికే ఉపయోగించదలచినట్లు వాణిజ్య మంత్రి మహమ్మద్ నజీర్ నిన్న పార్లమెంటులో తెలియజేశారు 1956 సెప్టెంబరులో రష్యాకు, ఇండోనేషియాకు జరిగిన ఒప్పందం ప్రకారం ఈ రుణం లభించింది.

'దున్నేవానికి భూమి' యిచ్చే కేరళ భూసంస్కరణలబిల్లు

శాసనసభలో రెవెన్యూమంత్రి శ్రీమతి గౌరి వివరణ

తిరువనంతపురం, డిసెంబరు 21

రాజ్యాంగ నిబంధనల ననుసరించి 'దున్నేవానికే భూమి' అన్న నినాదాన్ని అమలుజేయడమే కేరళ భూసంస్కరణల బిల్లు ఆశయమని రెవెన్యూమంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరి నేడు శాసనసభలో అన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణకు బిల్లును లీగ్), ఫలసాయాన్నిబట్టి పరిమితి నిర్ణయించాలని అన్నారు.

శ్రీపి.ఆర్. కురూప్ (పి.ఎస్.పి.) బిల్లు ప్రకటించిన తేదీ డిసెంబరు 18 నుండి ట్రాన్స్‌ఫర్లను అరికట్టే నిబంధన గురించి ప్రస్తావించి, ఈ బిల్లు కాల్గడుదు సెలవ క్రికమే అచ్చు అయివదనీ, అప్పటినుండిభూమి బదిలీలు సాగిపోతూనే ఉన్నాయనీ అన్నారు. అందుచేత ఇంకా పూర్వంనుండి భూమి బదిలీలు చెల్లబడే నిబంధన ఉండాలన్నారు. భూదానం కూడా భూములను బిల్లునుండి మినహాయించాలన్నారు.

శ్రీ కె. పి. గోపాలన్ (కమ్యూ) మాట్లాడుతూ, కమ్యూనిస్టుపార్టీ నేడు ఒంటెస్తుపక్షంగా లేదనీ, ఒక జాతీయ పార్టీగా రూపొందుతున్నదనీ అన్నారు. అందుచేత చిన్న రైతాంగంతోసహా అన్ని తరగతుల ప్రజల ప్రయోజనాలను రక్షించవలసి ఉందన్నారు. తాము జన్మీలకు వ్యతిరేకం కాదనీ, వారిక్రింద ఉన్న కౌలుదార్లకు రక్షణ యివ్వాలని మాత్రమే కోరుతామనీ అన్నారు.

శ్రీ సి. హెచ్. కనరన్ (కమ్యూ) శ్రీ సి. జి. జనార్దనన్ (పి. ఎస్. పి.) మరికొందరు ముస్లింలీగ్, కాంగ్రెస్ సభ్యులు చర్చలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవిరెడ్డి చర్చ మధ్యలో మాట్లాడుతూ, భూసంస్కరణలు అన్నితరగతులను సంతృప్తిపరచలేవన్నారు. అందుచేత ఈ సమస్యను ప్రపంచానుభవం దృష్ట్యా చూడాలన్నారు.

లెనిన్ ఉపదేశాలగురించి మాట్లాడుతూ చిన్న భూ కామందులు ఉన్నంతవరకు భూస్వామ్యవిధానం ఉంటుందనీ, ప్రస్తుత దేశ సాంఘిక, ఆర్థిక వ్యవస్థలో చిన్న భూకామందులను పూర్తిగా తొలగించడం సాధ్యం కాదనీ అన్నారు.

మంత్రి ప్రతిపాదన ప్రకారం ఈ బిల్లుపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయడానికై 1958 ఫిబ్రవరి వరకు గడువు యివ్వడానికి సభవారు ఆమోదించారు.

బిల్లును తయారు చేయడంలో తామెదుర్కొన్న చిక్కులను శ్రీమతి గౌరి తమప్రసంగంలో తెలియజేశారు. భూమి ఎంత లభ్యమయ్యేదీ సరియైన లెక్కలు దొరకలేదన్నారు. అందుచేత భూస్వాములు స్వాధీన పరచే భూములకు ఎంత నష్టపరిహారం యివ్వాలో నిర్ణయించ వీలు కల్గలేదన్నారు. తమకు లభ్యమైన లెక్కల వివరాలను తెలియజేశారు.

రాష్ట్రంలో 15 ఎకరాలు పైబడిన వారు 86,000 మంది ఉన్నారు. వీరి చేతుల్లో 34 లక్షల ఎకరాల భూమి ఉన్నది. అయిదెకరాల లోపు ఉన్నవారు 28,47,476 మంది ఉన్నారు. వీరిచేతుల్లో 26,21,472 ఎకరాలున్నది. ఇందులో 61,271 ఎకరాలు భూస్వాములకొలుకిచ్చినది. అయిదు-పదిహేను ఎకరాల మధ్యభూమి ఉన్నవారు 2,34,830 మందిఉన్నారు. వీరి చేతుల్లో ఉన్నభూమి 20,92,958 ఎకరాలు ఇందులో 81,665 ఎకరాలు భూకామందులు కౌలుకిచ్చినది. ఈ లెఖ్ఖలు పూర్తిగా ఖచ్చితమైనవి కావు అని మంత్రి అన్నారు.

ఈ భూములల్లో దేవాదాయ భూములను, తోటలను మినహాయించ వలసి వచ్చిందనీ, అందుచేత భూమిలేనివారికి పంచడానికి ఎంత భూమిలభ్యమయ్యేది ప్రభుత్వం లెక్కగట్టలేక పోయిందనీ అన్నారు.

భూసంస్కరణలను ఒక జాతీయ సమస్యగా పరిగణించి సభలోని అన్ని పక్షాలవారు నిర్మాణయుతమైన సూచనలను యివ్వాలనీ, బిల్లు నిబంధనలను మెరుగుపరచేందుకు సహాయపడవలసిందని విజ్ఞప్తి చేశారు. ఈబిల్లు కూలంకషంగా తయారైందని తాము చెప్పబోవడంలేదనీ, అన్ని సూచనలను పరిశీలించడానికి తాము సంసిద్ధులేనని శ్రీమతి గౌరి అన్నారు.

బిల్లుకు సభలోని అన్ని పక్షాలవారు స్థూలంగా తమ అంగీకారాన్ని వ్యక్తం చేశారు. కాని కాంగ్రెస్, పి.ఎస్.పి, ముస్లింలీగ్ సభ్యులు బిల్లు తగినంత అభివృద్ధికరంగా లేదన్నారు. భూమి ఫలసాయాన్ని బట్టి పరిమితి నిర్ణయించాలని వారు అన్నారు.

శ్రీ చంద్రశేఖరన్ (పి. ఎస్. పి.): బొంబాయి, హైద్రాబాద్ వ్యవసాయ సంస్కరణల చట్టాలతో పోల్చితే ఇందులో విస్తృతమైన మార్పులు, సంస్కరణలు ఏమీలేకున్నాయి. కొన్ని పరిస్థితుల్లో భూస్వాములకు స్వంతి సాగుకు అవకాశం యిచ్చారనీ, బొంబాయి బిల్లులో భూస్వామికి కేరేవీమా భూమిలేనప్పుడు మాత్రమే యిట్టి అవకాశం ఇచ్చారనీ అన్నారు.

శ్రీ ఎస్. రాజగోపాలన్ నాయర్ (కమ్యూ), నష్టపరిహారం యివ్వకుండానే భూస్వామ్య విధానాన్ని రద్దుచేయాలనేదే కమ్యూనిస్టుపార్టీ ఉద్దేశ్యమనీ అయితే రాజ్యాంగ నిబంధనలు అందుకు సమ్మతించవనీ అన్నారు.

శ్రీ కె. కె. ఒళ్వబాధన్ (కాం), ఈ బిల్లులో రెండు రకాలైన భూమి దగ్గరనుంచీ అంతా సింగరేణిలోనే తయారయిందన్నారు. ఇది భారత దేశంలో ఇంకెక్కడా లేదనికూడా ఆయన చెప్పారు.

సాంకేతిక నిపుణులు సాంకేతిక జ్ఞానంలేనివారి ఆదేశాలను పాటించడంలో చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారుకూడ ఈ సమావేశంలో ప్రసంగించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ఇంజనీర్లు వహిస్తున్న పాత్రను ఆయన శ్లాఘించారు.

కృష్ణాబారేజ్, నాగార్జున సాగర్ ప్రాజెక్టుపద్ద ఇంజనీర్లు క్రమశిక్షణగా పనిచేస్తున్నారన్నారు.

తాని ఇతరజీవాలలో ఆంధ్రమండలయానికి సన్నాహాలు జరుగుతూవుండగా మన ఇంజనీర్లు ఇంకా బాగ్గు తవ్వకంలోనే వున్నారన్నారు. దీనిబట్టి మన అభివృద్ధి యోజితిలో వుందో వూహించవచ్చన్నారు.

ఆంధ్రదేశంలో ఎంత అభివృద్ధి సాగింది. ఇంక ఎంత సాగాలి అన్ని విషయాన్ని గురించి ఇంజనీర్లు చర్చించాలని సూచించారు.

సాంకేతిక నిపుణులకు సాంకేతిక జ్ఞానం లేనివారు ఆదేశాలివ్వడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయని వ్యాఖ్యానించడం పొరపాటన్నారు.

పై అజమాయిషీ లేకపోతే సాంకేతిక నిపుణుల తప్పులు వారికి తెలియకున్నారు. రైల్వేబోర్డు సభ్యులలో అందరు సాంకేతిక నిపుణులే వున్నప్పటికీ రైలుప్రమాదాలు జరుగుతూనే వున్నాయి. జనసమ్మర్దం జరుగుతూనే వుందని మంత్రిగారన్నారు సాంకేతిక నిపుణులకూ సాంకేతిక జ్ఞానం లేని వారికీ సమన్వయం చాలా అవసరమనీ; పరిపాలనా నిపుణులు సారథ్యం సాంకేతిక నిపుణులకుచాలా అవసరమనీ అన్నారు.

తట్టలుమోసే మామూలు కూలీలకన్నా తాము గొప్పవారమనే భావం ఇంజనీర్లకుండరాదని హితవు చెప్పారు.

(వి. వి.)

రాష్ట్రంలో పారిశ్రామిక శాంతికి సహకారం

కేరళ ప్రతిపక్షాలకు శ్రీ ఏ.కె. గోపాలన్ విజ్ఞప్తి

ఎర్నాకులం, డిసెంబరు 21

రాష్ట్రంలో నిరుద్యోగాన్ని నిర్మూలించడంకోసం పరిశ్రమాభివృద్ధి అవసరం. అందుకు పైనుంచి పెట్టుబడి రావాలి. ఈ పెట్టుబడి పెట్టేందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడంకోసం రాష్ట్రాలలో పారిశ్రామిక శాంతిని నెలకొల్పాలి. అందుకు రాజకీయ విభేదాలు లేకుండా అన్ని పార్టీల వారు కలసి కృషిచేయాలని లోక్‌సభ కమ్యూనిస్టుపక్ష ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఆయన ఇక్కడ ఒక ప్రకటన చేస్తూ రాజకీయ కక్షతో ప్రతిపక్షాల వారు చర్యలకు దిగినట్లయితే అది రాష్ట్ర ప్రజలందరికీ బాధాకరంగా పరిణమిస్తుందని హెచ్చరించారు.

ఇటీవల కేంద్రమంత్రులు కొందరు ఇక్కడికి వచ్చి చేసిన ప్రసంగాలను ప్రస్తావించి ఇప్పటికే రాష్ట్రానికీ కేంద్రానికీ మధ్యగల విభేదాలను ఈ ప్రసంగాలు మరింత ఎక్కువ చేస్తున్నాయనీ ఉభయుల సంబంధాలను అని చెడగొట్టడానికి తోడ్పడతాయనీ అన్నారు.

కేరళ విద్యాబిల్లు, రైతుల రుణ విమోచన బిల్లులాంటి చట్టాలపట్ల కేంద్రం అవలంబించిన వైఖరి ప్రజల్లో భయాలను రేకెత్తించి కేంద్రంపట్ల వైముఖ్యాన్ని సృష్టిస్తున్న దన్నారు.

రాష్ట్ర వ్యవహారాల విషయంలో కేంద్రం కేరళపట్ల కక్షపూరిత వైఖరి అవలంబించిందని శ్రీ గోపాలన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను నెలకొల్పడానికీ, వున్నవాటిని వ్యాప్తిచేయడానికీ పెట్టుబడి పెట్టడంకోసం కొందరిటీవల సుముఖత్వం చూపించారు. కాని వారిని వెదరకొట్టడంలో కాంగ్రెసు జాతీయకులకు కేంద్రం తోడ్పడింది అని శ్రీ గోపాలన్ అన్నారు.

శ్రీ అహమ్మద్ కురిక్కల్ (ముస్లిం లీగ్), కమ్యూనిస్టుపార్టీ ఒంటెస్తుపక్షంగా లేదనీ, ఒక జాతీయ పార్టీగా రూపొందుతున్నదనీ అన్నారు. అందుచేత చిన్న రైతాంగంతోసహా అన్ని తరగతుల ప్రజల ప్రయోజనాలను రక్షించవలసి ఉందన్నారు. తాము జన్మీలకు వ్యతిరేకం కాదనీ, వారిక్రింద ఉన్న కౌలుదార్లకు రక్షణ యివ్వాలని మాత్రమే కోరుతామనీ అన్నారు.

శ్రీ సి. హెచ్. కనరన్ (కమ్యూ) శ్రీ సి. జి. జనార్దనన్ (పి. ఎస్. పి.) మరికొందరు ముస్లింలీగ్, కాంగ్రెస్ సభ్యులు చర్చలో పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవిరెడ్డి చర్చ మధ్యలో మాట్లాడుతూ, భూసంస్కరణలు అన్నితరగతులను సంతృప్తిపరచలేవన్నారు. అందుచేత ఈ సమస్యను ప్రపంచానుభవం దృష్ట్యా చూడాలన్నారు.

లెనిన్ ఉపదేశాలగురించి మాట్లాడుతూ చిన్న భూకామందులు ఉన్నంతవరకు భూస్వామ్యవిధానం ఉంటుందనీ, ప్రస్తుత దేశ సాంఘిక, ఆర్థిక వ్యవస్థలో చిన్న భూకామందులను పూర్తిగా తొలగించడం సాధ్యం కాదనీ అన్నారు.

విజయవాడలో ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ కార్యాలయం

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు పార్టీ ప్రత్యేక మహాసభ సందర్భంలో ప్రదేశ్ కమిటీ కార్యాలయం డిసెంబరు 24 నుంచి విజయవాడలో పని చేస్తుంది. అందుకని ప్రదేశ్ కమిటీలో ఉత్తరప్రత్యుత్తరాలు జరపగోరు వారు విజయవాడకు వ్రాయాలని ప్రార్థన.

ప్రదేశ్ కమిటీ కార్యాలయ నిర్వాహకులు

ఆసియా, ఆఫ్రికా సౌహార్ద సభకు శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రయాణం

ఎర్నాకులం, డిసెంబరు 21

డిసెంబరు 26 నుండి జనవరి 1 వ తేదీ వరకు ఈజిప్టులో జరగనున్న ఆసియా - ఆఫ్రికా సౌహార్ద సభకు పార్లమెంటు కమ్యూనిస్టుపక్ష ఉపనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ హాజరవుతున్నారు. శ్రీ గోపాలన్ కొచ్చిన్‌నుండి విమానంపై బొంబాయి మీదుగా కైరో వెడతారు.

రష్యన్ మహిళా ప్రతినిధివర్గం

ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, డిసెంబరు 20

ఎనిమిదిమంది సభ్యులతో కూడిన సోవియట్ మహిళా ప్రతినిధివర్గం మాస్కోనుంచి నేడుఢిల్లీ చేరారు. వీరు మన దేశంలో మూడు వారాలపాటు పర్యటిస్తారు. భారత ప్రభుత్వ ఆహ్వానంపై వ